తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్‌కు సంబంధించిన స్టడీమెటీరియల్, సిలబస్, గైడెన్స్, ప్రీవియస్ పేపర్స్, మోడల్ పేపర్స్ మొదలైన వాటి కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. మీకు కావాల్సిన సమాచారం తెలుసుకోండి.

సాక్షి ప్లస్
శనివారం। 21-12-2024

# 'దేవానాం ప్రియ' అనేది ఎవరి బిరుదు?

**కళింగ యుద్ధం అశోకుడు పూర్తిగా ధర్మం వైపుగా పరివర్తనం చెందడానికి కారణమైంది. ధర్మ ప్రచారం కోసం ఈయన ధర్మమహామాత్రులు అనే ప్రచారకులను నియమించాడు. వీరిని పశ్చిమాసియా, శ్రీలంకకు పంపించాడు. మానవుడిని నైతికంగా, ఉన్నతంగా చేసేవిధంగా, సమాజాన్ని ఉద్ధరించేలా దమ్మ సూత్రాలను రూపొందించాడు. అంతేగాని ప్రజలపై మతాన్ని రుద్దడం వీటి ఉద్దేశం కాదు.**



గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ హిస్టరీ

## జైనమతం (క్రీ.పూ. 540-468)

జైనమత స్థాపకుడు రుషభనాథుడు. జైన ప్రవక్తలను 'తీర్థంకరులు' అంటారు. మొత్తం 24 మంది తీర్థంకరులు ఉండేవారు. రుషభనాథుడు మొదటి తీర్థంకరుడు. 23వ తీర్థంకరుడు పార్శ్వనాథుడు. చివరివారైన 24వ తీర్థంకరుడు మహావీరుడు.

మహావీరుడు క్రీ.పూ. 540లో వైశాలి నగరానికి సమీపాన ఉన్న 'కుంద' గ్రామంలో క్షత్రియ కుటుంబంలో జన్మించాడు. ఈయన తల్లిదండ్రులు సిద్ధార్థుడు, వైశాలి. మహావీరుడి భార్య యశోధ, కుమార్తె ప్రియదర్శిని. ఈయన జీవిత సుఖాలతో తృప్తి చెందక కొంత కాలం దిగంబరుడిగా కఠోర నియమాలను పాటించి తపస్సు చేశాడు. 'జృంబిక' గ్రామంలో పరిపూర్ణజ్ఞానాన్ని పొందిన తర్వాత 'మహావీరుడు'గా పేరు పొందాడు. ఈయన ప్రబోధించిన సరైన క్రియ, సరైన విశ్వాసం, సరైన జ్ఞానం అనే మూడు అంశాలను 'త్రిరత్నాలు'గా పేర్కొంటారు. పంచవ్రతాల ద్వారా మోక్షాన్ని సాధించవచ్చని మహావీరుడు ప్రవచించాడు. ఈయన తన 72వ ఏట క్రీ.పూ. 468లో 'పావాపురి' వద్ద నిర్యాణం చెందాడు.

జైనులు కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతారు. ఉపవాసాలు చేసి శరీరాన్ని కృశింపజేసుకొని మరణించడాన్ని 'సల్లేఖన వ్రతం'గా పేర్కొంటారు. చాలా మంది రాజులు జైనమతాన్ని ఆదరించి అభివృద్ధి చేశారు. చంద్రగుప్త మౌర్యుడు ఈ మతాన్ని అనుసరించి, అన్నింటినీ త్యజించి శ్రావణ బెళగొళలో మరణించాడు. జైనులు ప్రజల భాష అయిన ప్రాకృతంలో తమ సందేశాన్ని ప్రచారం చేశారు. చంద్రగుప్తుడి కాలంలో పాటలీపుత్రంలో స్థూలభద్ర ఆధ్వర్యంలో జైనమత మొదటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జైనమత బోధనలను 12 అంగాలుగా విభజించి క్రోడీకరించారు. కొంతకాలం తర్వాత వస్త్రధారణ విషయంలో అభిప్రాయభేదాలు తలెత్తడం వల్ల జైనమతం దిగంబర, శ్వేతాంబర శాఖలుగా చీలిపోయింది. రెండో జైన సంగీతి క్రీ.శ. 512లో వల్లభి (గుజరాత్)లో దేవార్థి క్షమపణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 'గంధర్వ' అనే పవిత్ర గ్రంథాలను క్రమానుసారంగా రాశారు. జైనులు శిల్పకళను అభివృద్ధి చేశారు.

క్రీ.పూ. 4వ శతాబ్దం చివరి రోజుల్లో గంగా లోయ ప్రాంతంలో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో చాలామంది జైన గురువులు, సన్యాసులు దక్షిణ భారతదేశానికి తరలివెళ్లారు. ముఖ్యంగా శ్రావణ బెళగొళ ప్రాంతానికి ఎక్కువ మంది వచ్చారు. దక్షిణానికి వచ్చినవారిలో భద్రబాహుడు, చంద్రగుప్త మౌర్యుడు లాంటి ప్రముఖులు ఉన్నారు. మగధలో ఉన్న జైనులు శ్వేతాంబరులయ్యారు. వీరికి గురువు స్థూల బాహుడు.

**జైనమత మహత్వ సూత్రాలు:**

1) అహింస 2) సత్యభాషణ
3) అపరిగ్రహం (దొంగిలించకపోవడం)
4) అస్తేయం (ఆస్తి లేకుండా ఉండటం)
5) బ్రహ్మచర్యం

వీటిలో మొదటి నాలుగు సూత్రాలు మహావీరుడి ముందు కాలం నుంచే అమల్లో ఉన్నాయి. మహావీరుడు బ్రహ్మచర్యాన్ని పంచమ సూత్రంగా కలిపాడు.

**జైనుల ప్రధాన కట్టడాలు:**

- అబూ పర్వతం–మహావీరుడి దేవాలయం
- శ్రావణ బెళగొళ–గోమతేశ్వరుడి విగ్రహం
- అజంతా, ఎల్లోరా, ఉదయగిరి గుహలు
- బాదామి – జైన దేవాలయాలు

**అజీవికులు:** గోశాల మస్కారిపుత్రుడు అజీవిక మతశాఖను స్థాపించారు. ఇది జైన మత సిద్ధాంతాలకు దగ్గరగా ఉంటుంది. అశోకుడి కాలంలో ఇది బాగా వ్యాప్తి చెందింది.

## హర్యాంక వంశం (క్రీ.పూ.542-490)

క్రీ.పూ. 542–490 మధ్య కాలంలో రాజకీయంగా అనేక పరిణామాలు సంభవించాయి. ఉత్తర భారతదేశంలో మహాజనపదాలుగా పేర్కొనే పదహారు పెద్ద రాజ్యాలు ఏర్పడ్డాయి. వీటినే 'షోడశ మహాజనపదాలు' అంటారు. వీటిలో మగధ రాజ్యం శక్తిమంతమైంది. గిరివ్రజ, పాటలీపుత్రం దీని రాజధాని నగరాలు. మొదటగా దీన్ని బృహద్రధ వంశస్థులు పాలించారు. తర్వాత హర్యాంక వంశస్థులు పరిపాలించారు. వీరిలో బింబిసారుడు గొప్పవాడు. ఈయన తర్వాత అజాతశత్రువు పాలించాడు.

అజాతశత్రువు పాలనా కాలం క్రీ.పూ. 495–464. ఈయన హర్యాంక వంశ స్థాపకులైన బింబిసారుడి కుమారుడు. అజాతశత్రువు భార్య వజీరాదేవి. ఈమె కోసలరాజు ప్రసేనజిత్తు కుమార్తె. అజాతశత్రువు వజ్జి గణరాజ్య సమాఖ్యతో 16 ఏళ్లు యుద్ధం చేసి జయించాడు. కంటక శిల, కంటక బోధన అనే రాళ్లు, విసరు రథాలను యుద్ధంలో ఉపయోగించి శత్రురాజులను జయించాడు. ఈయన పాటలీపుత్రాన్ని నిర్మించాడు. ఈయనకు కుణిక అనే పేరు కూడా ఉంది. ఉదయనుడు ఈయన వారసుడు. అజాతశత్రువు గౌతమబుద్ధుడి సమకాలీకుడు.

హర్యాంక వంశం తర్వాత మగధను శిశునాగ వంశం (క్రీ.పూ. 490–458) పాలించింది. వీరి తర్వాత నంద వంశస్థులు రాజ్యానికి వచ్చారు. నంద వంశంలో మహాపద్మనందుడు గొప్పరాజుగా పేరు పొందాడు. ఈయనకు 'మహాక్షత్రాంతక' అనే బిరుదు ఉంది. ఆ తర్వాత చంద్రగుప్త మౌర్యుడు చాణక్యుని సహాయంతో నందవంశాన్ని నిర్మూలించి మౌర్యవంశాన్ని స్థాపించాడు.

**విదేశీ దండయాత్రలు (క్రీ.పూ. 327-325):**

భారతదేశంలో రాజకీయ అనైక్యత కారణంగా విదేశీయులు దండయాత్రలు ప్రారంభించారు. పారశీకులు మొదటగా భారత్‌పై దండయాత్ర చేశారు. వీరిలో 'సైరస్', 'డేరియస్' గొప్పవారు. పారశీక చక్రవర్తి 'సైరస్' గాంధారను జయించారు. వీరి తర్వాత గ్రీకులు భారతదేశంపై దండెత్తారు. గ్రీకు రాజ్యాల్లో అగ్రగామి అయిన మాసిడోనియా చక్రవర్తి అలెగ్జాండర్ విశ్వవిజేతగా పేరు పొందారు. గ్రీకు దండయాత్రల ఫలితంగా భారతదేశానికి, యూరప్ దేశాల మధ్య సంబంధాలు ఏర్పడ్డాయి. భారతీయులు గ్రీకుల నుంచి నాణేల ముద్రణ; శిల్ప, ఖగోళ శాస్త్రాలను నేర్చుకున్నారు.

## మౌర్య సామ్రాజ్యం (క్రీ.పూ. 322)

**మౌర్యుల చరిత్రకు ఆధారాలు:**

**విదేశీ గ్రంథాలు:** మెగస్తనీస్ (గ్రీకు రాయబారి) రాసిన 'ఇండికా', స్ట్రాబో, డియోడరస్, ఏరియస్, ప్లీనీ రచనలు మౌర్యుల చరిత్రకు ప్రధాన ఆధారాలుగా ఉన్నాయి.

**సాహిత్య ఆధారాలు:** కౌటిల్యుడి 'అర్థశాస్త్రం', విశాఖదత్తుడి 'ముద్రారాక్షసం'.

**మత సంబంధ ఆధారాలు:** పురాణాలు, బౌద్ధుల దివ్యవదన, అశోకవదన, శ్రీలంకకు సంబంధించిన దీపవంశ, మహావంశ, జైనులకు సంబంధించిన పరిశిష్ట పర్వణ్ మొదలైనవి కూడా మౌర్యుల చరిత్రను తెలుసుకోవడానికి దోహదపడుతున్నాయి.

వీటితో పాటు శిలా శాసనాలు, రాతి చెక్కడాలు, గుహలు కూడా మౌర్యుల చరిత్రకు ఆధారాలుగా ఉన్నాయి.

**చంద్రగుప్త మౌర్యుడు:** ఈయన మౌర్యవంశ స్థాపకుడు. చంద్రగుప్త మౌర్యుడు తన చివరి రోజుల్లో కర్ణాటకలోని శ్రావణ బెళగొళలో జీవించాడు. 'సల్లేఖన వ్రతం' ద్వారా మరణించాడు. ఈయన క్రీ.పూ. 303లో 'సెల్యుకస్ నికేటర్'తో కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా మౌర్య సామ్రాజ్యానికి ఎక్కువ ప్రయోజనం కలిగింది.

**బిందుసారుడు (క్రీ.పూ. 298-273):** ఈయన చంద్రగుప్త మౌర్యుడి కుమారుడు. బిందుసారుడికి 'అమిత్రఘాత', 'సింహసేనుడు' అనే బిరుదులు ఉన్నాయి. ఈయన రాజ్యాన్ని మైసూరు వరకు విస్తరించాడు. చాణక్యుడు కొంత కాలంపాటు బిందుసారుడికి కూడా మహామంత్రిగా ఉండి ఆయనకు రాజ్య రక్షణలో సాయపడినట్లుగా టిబెట్ చరిత్రకారుడు తారానాథ్ పేర్కొన్నారు. బిందుసారుడి పాలనా కాలంలో తక్షశిలలో తిరుగుబాటు జరిగింది. ఈయన ఆజ్ఞ ప్రకారం అశోకుడు తక్షశిలకు వెళ్లి శాంతి నెలకొల్పాడు. బిందుసారుడు గ్రీకు రాజ్యాలతో స్నేహ సంబంధాలు పెంపొందించాడు.

**అశోకుడు (క్రీ.పూ. 273-232):** ఈయన బిందుసారుడి కుమారుడు. అశోకుడు పట్టాభిషేకం చేసుకున్న తొమ్మిదేళ్లకు (క్రీ.పూ. 262–61లో) సామ్రాజ్యకాంక్షతో కళింగ రాజ్యంపై దండెత్తి జయించాడు. ఈ యుద్ధం 'ధర్మాశోకుడు'గా పూర్తిగా పరివర్తనం చెందడానికి కారణమైంది. ఆ తర్వాత ఉపగుప్తుడు అనే బౌద్ధ ఆచార్యుడి వద్ద అశోకుడు బౌద్ధమత దీక్ష స్వీకరించాడు. ధర్మప్రచారానికి పూనుకొని 'దేవానాం ప్రియ', 'ప్రియదర్శిని' బిరుదులు పొందాడు. బానిసలు, సేవకుల పట్ల కరుణ, తల్లిదండ్రులు, పెద్దల పట్ల విధేయత, గురువుల పట్ల గౌరవం, స్నేహితులు, బంధువులు, పరిచయస్థుల పట్ల ఔదార్యం, పురోహితులు, భిక్షువుల పట్ల ఆదరణ అనేవి అశోకుడు ప్రబోధించిన 'ధర్మం'లోని సూత్రాలు. 'అహింసా' అనేది 'ధర్మం'లోని ముఖ్యసూత్రం. అశోకుడు 42 ఏళ్లు పరిపాలించి క్రీ.పూ. 232లో మరణించాడు.

వివిధ శాసనాల ఆధారంగా అశోకుడి సామ్రాజ్య సరిహద్దుల గురించి తెలుస్తోంది. షహాబద్‌గిరి, మాన్‌షేషరా శాసనాలు వాయవ్య సరిహద్దును, రుమిందై శాసనం ఈశాన్య సరిహద్దును, సోపారా, గిర్నార్ శాసనాలు పశ్చిమ సరిహద్దును తెలుసుకోవడానికి ఉపయోగపడుతున్నాయి. బబ్రూ శాసనం అశోకుడి బౌద్ధమత స్వీకారం గురించి, ధౌలీ, జునాగఢ్ శాసనాలు ఉదాత్త రాజ ధర్మ స్వరూపం గురించి, బరాబర్ శాసనం పరమత సహనం గురించి, 13వ శిలాశాసనం కళింగ యుద్ధం గురించి తెలుపుతున్నాయి. మస్కీలో అశోక అనే పదం ఉంది. కళింగ యుద్ధం తర్వాత అశోకుడి పాలన గురించి కళింగ శాసనం ద్వారా తెలుస్తోంది. రుమిందై, ఇగ్లివ శాసనాలు అశోకుడికి బుద్ధుడిపై ఉన్న గౌరవాన్ని వివరిస్తాయి. తరాయి శాసనం అశోకుడికి బౌద్ధమతంపై ఉన్న గౌరవాన్ని తెలుపుతుంది.

అన్ని మతాల సారాంశం ఆధారంగా అశోకుడు కొన్ని సూత్రాలతో దమ్మను తయారు చేశాడు. ఈయన దమ్మ ప్రచారం కోసం ధర్మమహామాత్రులు అనే ప్రచారకులను పంపిస్తే వారు బౌద్ధ మతాన్ని ప్రచారం చేశారు. భారత ఉపఖండంలో అశోకుడు వేయించిన 14 ప్రధాన శిలా శాసనాలు, ఏడు స్తంభ శాసనాలు, అనేక చిన్నరాతి శాసనాలు లభించాయి. ఇందులో చాలావాటిపై ప్రజల కోసం చేసిన ప్రకటనలు చెక్కారు. 14 శిలా శాసనాలు అశోకుడి దమ్మ సూత్రాల గురించి తెలుపుతున్నాయి. మస్కీ శాసనంలో 'దేవానాం ప్రియ' అని ఉంది.

**మౌర్య వంశ చివరి పాలకులు (క్రీ.పూ. 232 - 185):** అశోకుడి తర్వాత వచ్చిన రాజులు అర్ధ శతాబ్దం పాటు పాలించారు. మౌర్య వంశ చివరి రాజైన బృహద్రధుడిని ఆయన సేనాని పుష్యమిత్రుడు వధించి మగధను ఆక్రమించడంతో వీరి పాలన అంతమైంది.

## మౌర్యుల పాలనా వ్యవస్థ

భారతదేశంలో ప్రప్రథమంగా కేంద్రీకృత అధికారాలు కలిగిన నిర్దిష్టమైన పరిపాలన రూపొందించింది మౌర్య చక్రవర్తులే. వీరికి పాలనలో సలహా కోసం మంత్రితో పాటు పరిషత్తు ఉండేది. పాలనా సౌలభ్యం కోసం సామ్రాజ్యాన్ని నాలుగు రాష్ట్రాలుగా విభజించి వాటికి రాజప్రతినిధులను నియమించారు. భూమిశిస్తు ప్రభుత్వ ప్రధాన ఆదాయం. పంట దిగుబడిలో 4 నుంచి 6వ వంతు వరకు శిస్తు వసూలు చేసేవారు. పాటలీపుత్ర నగర పాలన ముప్పై మంది సభ్యులున్న బోర్డు నిర్వహణలో ఉండేది. వర్తకుల 'శ్రేణులు' బ్యాంకులుగా పనిచేశాయి. సమాజంలో బహు భార్యత్వం, కన్యల విక్రయం, సతీసహగమనం లాంటి దురాచారాలు ఉండేవి. ఈ కాలంలో స్త్రీల స్థాయి తగ్గింది. మౌర్యులు ఎక్కువగా ప్రజల భాష అయిన ప్రాకృతాన్ని ఉపయోగించారు. శిలా శాసనాల్లో 'ఖరోష్టి', 'బ్రాహ్మి' లిపులను వాడారు.

---

# పాఠశాల ఒక విద్యా సంవత్సరంలో కనీసం పనిచేసే రోజులు ఎన్ని?

## బోధన పద్ధతులు

**ఉపాధ్యాయ పోటీ పరీక్షలకు తెలుగు బోధన పద్ధతులు తప్పనిసరి. కాబట్టి అభ్యర్థులు తెలుగు మెథడాలజీపై ప్రత్యేక దృష్టిని సారించాలి. ఎందుకంటే డీఎస్సీలో ఏ విభాగాన్నీ అశ్రద్ధ చేయరాదు. ఎస్.జి.టి, లాంగ్వేజ్ పండిట్ అభ్యర్థులు డీఎడ్ తెలుగు అకాడమీ పుస్తకాన్ని సేకరించుకొని చదవాలి. గణితం, ఫిజిక్స్, బయాలజీ, సోషల్ స్టడీస్, ఇంగ్లిష్, తెలుగు స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు సిద్ధమయ్యే అభ్యర్థులు బీఎడ్ తెలుగు అకాడమీ పుస్తకాలను విస్తృతంగా అధ్యయనం చేయాలి. తెలుగు అకాడమీ డీఎడ్, బీఎడ్ పుస్తకాల్లోని 'ప్రణాళిక రచన- పాఠ్యగ్రంథాలు' అనే అధ్యాయంలో వచ్చే ప్రశ్నలను సమగ్రంగా తెలుసుకుందాం.**

టెట్/డీఎస్సీ ప్రత్యేకం

తెలుగు



### మాదిరి ప్రశ్నలు

1. కరిక్యులమ్ అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
   1) జర్మనీ 2) గ్రీకు
   3) లాటిన్ 4) ఆంగ్లం
2. 'పిల్లలకు ఎంత బ్రహ్మాండమైన శక్తి, ఉత్సాహం ఉంటాయో ఊహించడం కష్టం. ఈ శక్తి ప్రవాహాన్ని అవసరమైన కాలువల్లోకి మళ్లించడమే ఉపాధ్యాయుడి అసలైన ప్రతిభ' అని ఎవరన్నారు?
   1) ఫ్రాన్సిస్ బేకన్ 2) జార్జ్ బెర్నార్డ్ షా
   3) వలారి అజమూల్ 4) రస్సెల్
3. బోధన ప్రణాళికను, అందుకవసరమైన పరికరాలను అభివృద్ధి చేసుకోవడానికి శిశుమనస్తత్వ శాస్త్ర సూత్రాలు, క్రీడాపద్ధతులు సరిపోతాయన్న వాదనను ఏమంటారు?
   1) సిలాయిజమ్ 2) చైల్డ్ సైకాలజీ
   3) హ్యూమన్ సైకాలిజం
   4) సైకోలోగిజం
4. పాఠశాలకు, సమాజానికి మధ్య సన్నిహిత సంబంధాన్ని ఏర్పరచడం ఏ ప్రణాళిక ముఖ్య లక్షణం?
   1) విద్యాప్రణాళిక 2) సంస్థాగత ప్రణాళిక
   3) విషయ ప్రణాళిక 4) వార్షిక ప్రణాళిక
5. సంస్థాగత ప్రణాళికను తయారుచేసేవారు?
   1) ఉపాధ్యాయుడు
   2) ప్రధానోపాధ్యాయుడు
   3) మండల విద్యాధికారి
   4) పైవారందరూ
6. విద్యార్థుల సంపూర్ణ మూర్తిమత్వాన్ని అభివృద్ధి చేసేది?
   1) వార్షిక ప్రణాళిక
   2) సంస్థాగత ప్రణాళిక
   3) సమగ్ర పథకం 4) విద్యా ప్రణాళిక
7. తరగతి గదుల్లో సంప్రదాయంగా బోధించే విషయాలే కాకుండా పాఠశాలలో విద్యార్థి పొందే అన్ని అనుభవాల మొత్తాన్ని ఏమంటారు?
   1) విద్యా ప్రణాళిక 2) వార్షిక ప్రణాళిక
   3) సంస్థాగత ప్రణాళిక 4) సమగ్ర పథకం
8. విద్యా ప్రక్రియకు పునాది?
   1) సమగ్ర పథకం 2) విద్యా ప్రణాళిక
   3) వార్షిక ప్రణాళిక
   4) సంస్థాగత ప్రణాళిక
9. వర్తమాన విద్యా ప్రణాళికకు ప్రాతిపదిక ఏది?
   1) కొఠారీ కమిషన్ (1964–66)
   2) విద్యాప్రణాళిక చట్రం –2005
   3) జాతీయ విద్యా విధానం– 1986
   4) విద్యాహక్కు చట్టం –2009
10. ఆధునిక సమాజంలో పిల్లలు జీవించడానికి అవసరమైన విషయజ్ఞానాన్ని అందజేసేది?
    1) విద్యా ప్రణాళిక 2) వార్షిక ప్రణాళిక
    3) సంస్థాగత ప్రణాళిక
    4) విషయ ప్రణాళిక
11. విద్య ఏ జాబితాలో ఉంది?
    1) రాష్ట్ర జాబితా 2) కేంద్ర జాబితా
    3) ఉమ్మడి జాబితా
    4) అవశిష్టాధికార జాబితా
12. ఎలా అయితే శరీర రక్షణ ద్వారా శరీరం దృఢపడుతుందో, శిక్షణ ద్వారా బుద్ధి పదునెక్కుతుందో, ఆత్మవిశ్వాసం కూడా దానికి తగ్గ అభ్యాసాన్నివ్వడం ద్వారానే సాధ్యపడుతుంది అని ఎవరన్నారు?
    1) మహాత్మాగాంధీ 2) జె.పి.యల్. గ్విన్
    3) జవహర్‌లాల్ నెహ్రూ
    4) డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్
13. విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులు తమ తమ సబ్జెక్టుల్లో ప్రతి తరగతికి పాఠ్యాంశ బోధన అమలు చేసే పథకాన్ని ఏమంటారు?
    1) విద్యా ప్రణాళిక 2) వార్షిక ప్రణాళిక
    3) విషయ ప్రణాళిక
    4) సంస్థాగత ప్రణాళిక
14. ఉపాధ్యాయులు ప్రతినెలా పూర్తిచేసిన పాఠ్యాంశాలను పొందుపరిచే ప్రణాళిక ఏది?
    1) విషయ ప్రణాళిక 2) విద్యా ప్రణాళిక
    3) యూనిట్ ప్రణాళిక
    4) వార్షిక ప్రణాళిక
15. పాఠశాల ఒక విద్యా సంవత్సరంలో కనీసం పనిచేసే రోజులు ఎన్ని?
    1) 180 2) 220 3) 260 4) 280
16. యూనిట్ ప్రణాళికను ఇలా కూడా పిలుస్తారు?
    1) విషయ ప్రణాళిక 2) పాఠ్య పథకం
    3) పాఠ్యాంశ ప్రణాళిక 4) వార్షిక ప్రణాళిక
17. పాఠ్య పథకాన్ని ఎవరు విధిగా తయారు చేసుకోవాలి?
    1) ఉపాధ్యాయుడు
    2) ప్రధానోపాధ్యాయుడు
    3) ఛాత్రోపాధ్యాయుడు 4) 1, 3
18. 'మన గొప్ప గొప్ప పాఠశాలలకుండే గొప్ప లోపం ఏమిటంటే అవి పరిసర సమాజాన్ని జ్ఞానార్జన వనరుగా ఉపయోగించడానికి ససేమిరా సిద్ధపడవు' అని ఎవరన్నారు?
    1) డా॥ కొఠారీ 2) ప్రొ॥కృష్ణకుమార్
    3) డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్
    4) ప్రోబెల్
19. ఉపాధ్యాయులు యూనిట్ పథకాన్ని, పాఠ్యపథకాన్ని కనీసం ఎన్ని రోజులు ముందుగా తయారు చేసుకోవాలి?
    1) వారం 2) నెల
    3) రెండు రోజులు 4) ఒక రోజు
20. పాఠ్య పథకాన్ని ఏమని వ్యవహరిస్తారు?
    1) పాఠ పథకం 2) పాఠ్య ప్రణాళిక
    3) పాఠ్యాంశ ప్రణాళిక
    4) 1, 2
21. ఒక పీరియడ్‌లో ఒకరోజు బోధించే పాఠ్యాంశ భాగానికి ఉపాధ్యాయులు తయారుచేసుకొనేది?
    1) పాఠ్యపథకం 2) యూనిట్ పథకం
    3)పాఠ్యాంశప్రణాళిక 4) విషయ ప్రణాళిక
22. తరగతి గదిలోని పనులకు కొనసాగింపుగా ఉండే సోపానం?
    1) ప్రవేశం 2) ప్రదర్శనం
    3) పునర్విమర్శ 4) గైహికం
23. విద్యార్థి తనను తాను తెలుసుకొని తనలోని లోటుపాట్లను సరిచేసుకొనే అవకాశం దేని ద్వారా కలుగుతుంది?
    1) భాష 2) ప్రణాళిక
    3) బోధనోపకరణం 4) మూల్యాంకనం
24. 'సర్వశాస్త్ర ప్రయోజనమ్ ఆత్మదర్శనమ్' అని ఎవరన్నారు?
    1) జవహర్‌లాల్ నెహ్రూ 2) భర్తృహరి
    3) సర్వేపల్లి రాధాకృష్ణన్
    4) మహాత్మాగాంధీ
25. తరగతి బోధనకు మార్గదర్శకత్వం నెరపి ఆయా పాఠ్యాంశాల ద్వారా విద్యార్థుల్లో ఆశిస్తున్న ప్రవర్తనా మార్పుల్ని సూచించేవి?
    1) ఉద్దేశాలు 2) గమ్యాలు
    3) లక్ష్యాలు 4) స్పష్టీకరణలు
26. బోధనాభ్యసనానికి విద్యా కళాశాల్లోని శిక్షణార్థులు తయారుచేసుకొనేది?
    1) పాఠ్య ప్రణాళిక 2) పాఠ్య పథకం
    3) యూనిట్ ప్రణాళిక 4) సమగ్ర పథకం
27. 'విద్యార్థికి సంబంధించిన మొత్తం పాఠశాల జీవితమే విద్యా ప్రణాళిక' అని పేర్కొన్నవారు?
    1) ఫిలిప్స్ టేలర్ 2) పాల్ హార్ట్స్
    3) జె.ఎస్.కేర్
    4) సెకండరీ విద్యా కమిషన్
28. ఉపాధ్యాయుడి పనితనాన్ని, సామర్థ్యాన్ని తెలియజేసే ప్రణాళిక?
    1) సమగ్ర పథకం 2) పాఠ్య పథకం
    3) వార్షిక ప్రణాళిక
    4) సంస్థాగత ప్రణాళిక
29. భాషా బోధనలో యూనిట్ అంటే?
    1) పద్య భాగం 2) గద్య భాగం
    3) ప్రతి పాఠం ఒక యూనిట్
    4) ఒక పద్య పాఠం, ఒక గద్య పాఠం రెండూ కలిపి
30. అభ్యాసం చేయడం ద్వారా విద్యార్థుల్లో పునర్బలనం చేకూర్చడానికి తోడ్పడే గ్రంథం?
    1) వాచక పుస్తకం 2) ఉపవాచకం
    3) కృషి పుస్తకం
    4) ఉపాధ్యాయ కరదీపిక
31. భాషా బోధనలో పీరియడ్‌లను నిర్ణయించిన కమిటీ?
    1) మొదలియార్ 2) కొఠారీ
    3) ఈశ్వరీబాయ్ పటేల్
    4) సర్వేపల్లి రాధాకృష్ణన్
32. ఉపవాచక బోధన ముఖ్య ఉద్దేశం కానిది?
    1) విద్యార్థుల్లో విస్తార పఠనాభిలాషను పెంపొందించడం
    2) విద్యార్థుల్లో క్షుణ్న పఠనాభివృద్ధిని పెంపొందించడం
    3) విద్యార్థుల్లో స్వయం అధ్యయనాన్ని పెంపొందించడం
    4) విద్యార్థుల విరామ కాల సద్వినియోగం

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1) 3; | 2) 3; | 3) 4; | 4) 2; |
| 5) 2; | 6) 4; | 7) 1; | 8) 2; |
| 9) 3; | 10) 4; | 11) 3; | 12) 1; |
| 13) 2; | 14) 4; | 15) 2; | 16) 3; |
| 17) 4; | 18) 2; | 19) 4; | 20) 4; |
| 21) 1; | 22) 4; | 23) 2; | 24) 3; |
| 25) 3; | 26) 2; | 27) 4; | 28) 1; |
| 29) 3; | 30) 3; | 31) 1; | 32) 2. |

### గత డీఎస్సీ ప్రశ్నలు

1. విద్యార్థుల సంపూర్ణ మూర్తిమత్వాన్ని అభివృద్ధి చేసేది?
   1) విద్యా ప్రణాళిక 2) వార్షిక ప్రణాళిక
   3) పాఠ్య ప్రణాళిక
   4) సహ పాఠ్య ప్రణాళిక
2. యం.బి.బచ్ నిర్వచనం ఆధారంగా తమ పాఠశాల కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి ఒక పాఠశాల తన అవసరాలను, అందుబాటులో ఉన్న వనరులను దృష్టిలో పెట్టుకొని తయారుచేసుకొనే అభివృద్ధి ప్రణాళిక?
   1) పాఠ్య ప్రణాళిక
   2) విషయ ప్రణాళిక
   3) సమగ్ర ప్రణాళిక
   4) సంస్థాగత ప్రణాళిక
3. విద్యార్థులను ప్రభావితం చేసే అన్ని అంశాలు ఉండేది?
   1) పాఠ్యపుస్తకం
   2) మౌలిక విద్యా ప్రణాళిక
   3) విద్యా ప్రణాళిక 4) పాఠ్య ప్రణాళిక
4. బ్యూచాంపీ నిర్వచనాన్ని అనుసరించి పాఠశాలలో విద్యార్థులకు విద్యానుభవాలు కలిగించడం కోసం సాంఘిక సమూహం రూపకల్పన?
   1) విద్యా ప్రణాళిక 2) సాంఘిక ప్రణాళిక
   3) యూనిట్ ప్రణాళిక
   4) సంస్థాగత ప్రణాళిక
5. స్వాధ్యయనానికి అనుకూలంగా ఉండాల్సింది?
   1) మూల గ్రంథం 2) కృషి పుస్తకం
   3) ప్రధాన వాచకం 4) ఉపవాచకం
6. విద్యా ప్రణాళిక అంటే?
   1) విద్యా సంస్థ బయట జరిగే కార్యక్రమాల సమూహం
   2) విద్యా సంస్థలో జరిగే కార్యక్రమాల సమూహం
   3) తరగతి గదిలో జరిగే కార్యక్రమాల సమూహం
   4) విద్యా సంస్థ లోపల బయట జరిగే కార్యక్రమాల సమూహం
7. కృషి పుస్తకం ప్రధాన ఆవశ్యకత?
   1) వాచకాల్లో నేర్చుకున్న విషయాలకుపునర్బలనం చేకూర్చడం
   2) ఇంటి పనికి అవకాశం కల్పించడం
   3) ఉపాధ్యాయులకు బోధనలో సహాయపడటం
   4) విద్యార్థి ఉత్తీర్ణతలకు సహాయపడటం
8. రాష్ట్రాల విద్యా ప్రణాళికలు ఒకే విధమైన ప్రమాణాలను సాధించడానికి జాతీయస్థాయిలో సూచించిన విద్యా ప్రణాళిక?
   1) కనీస అభ్యసన ప్రణాళిక
   2) మౌలిక విద్యా ప్రణాళిక
   3) విశిష్ట విద్యా ప్రణాళిక
   4) గరిష్ట విద్యా ప్రణాళిక

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1) 1; | 2) 4; | 3) 3; | 4) 1; |
| 5) 4; | 6) 4; | 7) 1; | 8) 2 |

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

సాక్షి ప్లస్
శనివారం । 21-12-2024

# ప్రకటనకు బలమైన వాదనే సరైంది

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

మెంటల్ ఎబిలిటీ



## ప్రకటనలు - వాదనలు

'ప్రకటనలు – వాదనలు' చాప్టర్‌లోని ప్రశ్నలు ప్రకటనల రూపంలో ఉంటాయి. ప్రకటనల కింద రెండు వాదనలు అవును లేదా కాదు అని ఇస్తారు. ఈ ప్రశ్నలకు జవాబు గుర్తించడానికి సూచనలు..

- ఈ చాప్టర్‌లోని ప్రశ్నలకు జవాబు గుర్తించేటప్పుడు ఆ జవాబు (వాదనలు) ప్రకటనకు సంబంధించి ఉండాలి. కానీ నిజ జీవితానికి సంబంధించి అన్వయించుకోకూడదు.
- బలమైన వాదనే సరైన వాదన అవుతుంది. అవును అని ఉన్నా, లేదా కాదు అని ఉన్నా బలమైన వాదనే సరైంది.
- వాదనల్లో తిరిగి ప్రశ్నించినట్లు ఉంటే ఆ వాదన సరైంది కాదు.
- వాదనలు నిజాలుగా ఉండాలి. కానీ ఊహలుగా ఉండకూడదు.

**ఉదాహరణ:**

**ప్రకటన:** భారతదేశంలో రూపాయికే కిలో బియ్యం ఇవ్వొచ్చా?

**వాదన –1:** అవును, పేదరిక నిర్మూలనకు కేవలం ఇదొక్కటే మార్గం.

**వాదన –2:** కాదు, ప్రభుత్వంపై ఇప్పటికే అధిక భారం ఉంది.

**సమాధానం:** 2 మాత్రమే సరైంది

**వివరణ:** పేదరిక నిర్మూలనకు ఇదొక్కటే మార్గం అని చెప్పడం మిగతా అంశాలను విస్మరించినట్టే అవుతుంది కాబట్టి వాదన 1 సరైంది కాదు. కానీ వాదన 2 మాత్రమే సరైంది, బలంగా ఉంది.

## మాదిరి ప్రశ్నలు

కింద ప్రకటనలు, వాటి కింద రెండు వాదనలు ఉన్నాయి. ఆ వాదనలను జాగ్రత్తగా విశ్లేషించి ఏ వాదన బలమైందో, ఏది బలహీనమైందో/ పేలవమైందో గుర్తించాలి. ఆప్షన్‌ను కింది విధంగా ఎంచుకోవాలి.

1. కేవలం వాదన–1 మాత్రమే బలమైంది అయితే.
2. కేవలం వాదన–2 మాత్రమే బలమైంది అయితే.
3. రెండు వాదనలూ సరైనవి కాకపోతే.
4. రెండు వాదనలూ సరైనవి అయితే.

1. **ప్రకటన:** భారత్‌లో ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి వలస వెళ్లడం నిషేధించాలా?
**వాదన –1:** కాదు, ప్రతి పౌరుడు రాజ్యాంగం ప్రకారం దేశంలో ఎక్కడైనా నివసించవచ్చు.
**వాదన –2:** అవును, దీని ద్వారా వనరులు సద్వినియోగం అవుతాయి.
2. **ప్రకటన:** కళాశాలల్లో / యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘాలు అవసరమా?
**వాదన –1:** లేదు, దీనివల్ల క్యాంపస్‌లో రాజకీయ వాతావరణం ఏర్పడుతుంది.
**వాదన –2:** అవును. ఇది అవసరం ఎందుకంటే విద్యార్థులే రేపటి రాజకీయ నాయకులు.
3. **ప్రకటన:** ఐక్యరాజ్యసమితిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం అవసరమా?
**వాదన –1:** అవును. భారత్ శాంతి సౌభ్రాతృత్వాన్ని కోరుకునే దేశం.
**వాదన –2:** కాదు. ఎందుకంటే ముందుగా భారత్‌లో పేదరికాన్ని తొలగించాలి.
4. **ప్రకటన:** పెళ్లికి ముందే కాబోయే జంటకు వైద్య పరీక్షలు అవసరమా?
**వాదన –1:** లేదు. అలాంటి ఆలోచన ఊహించలేనిది/ భరించరానిది.
**వాదన –2:** అవును. దీనివల్ల జన్యులోపాలతో పుట్టే బిడ్డల సంఖ్య తగ్గుతుంది.
5. **ప్రకటన:** ఎల్పీజీపై సబ్సిడీని విరమించాలా?
**వాదన –1:** లేదు. ఇది మామూలు ప్రజలపై భారాన్ని పెంచుతుంది.
**వాదన –2:** అవును. దీనివల్ల నిజమైన పేదలు లబ్ధిపొందడం లేదు.
6. **ప్రకటన:** కిరోసిన్‌పై సబ్సిడీ పెంచాలా?
**వాదన –1:** అవును. దీనిమూలంగా పేదలకు మేలు జరుగుతుంది.
**వాదన –2:** కాదు మన ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా లేదు.
7. **ప్రకటన:** కత్తి కంటే కలం గొప్పదా?
**వాదన –1:** అవును. ఎందుకంటే రచయితలు ప్రజల ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేస్తారు.
**వాదన –2:** కాదు. ఎందుకంటే కత్తి బలంతో ఒక వ్యక్తి అందరినీ జయించవచ్చు.
8. **ప్రకటన:** ప్రయోగ పరీక్షల కోసం జంతువులను చంపాలా?
**వాదన –1:** అవును. అవి చాలా ఎక్కువ సంఖ్యలో ఉంటాయి కాబట్టి.
**వాదన –2:** కాదు. మేం అహింసకు సహకరిస్తాం.
9. **ప్రకటన:** సైన్యంలో చేరడానికి 18 ఏళ్ల లోపు వారిని అనుమతించాలా?
**వాదన –1:** లేదు. 18 ఏళ్ల లోపు వారికి శారీరక, మానసిక ఎదుగుదల తగినంత ఉండదు. కాబట్టి వారు ఆ భారాన్ని మోయలేరు.
**వాదన–2:** అవును. ఎక్కువ కాలం సైన్యంలో సేవ చేయడానికి, దేశంలో ఆర్మీని అభివృద్ధి చేయడానికి ఇది తోడ్పడుతుంది.
10. **ప్రకటన:** ప్రైవేటు రంగంలో కూడా బలహీన వర్గాల వారికి ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలా?
**వాదన –1:** లేదు. ప్రైవేటు రంగం వారు దీన్ని అంగీకరించరు.
**వాదన –2:** అవును. దీనివల్ల ఆర్థికంగా వెనకబడిన వర్గాల వారికి ఉపయోగకరంగా ఉంటుంది.
11. **ప్రకటన:** అన్ని పొగాకు ఉత్పత్తులను మనదేశంలో నిషేధించాలా?
**వాదన –1:** లేదు. దీనివల్ల నిరుద్యోగం పెరిగే అవకాశం ఉంది.
**వాదన –2:** కాదు. దీనివల్ల పొగాకు ఉత్పత్తుల నుంచి వచ్చే ఆదాయం ప్రభుత్వానికి సమకూరదు.
12. **ప్రకటన:** మనదేశంలో ఆదాయ పన్ను రద్దు చేయాలా?
**వాదన –1:** అవును. ఎందుకంటే రోజు కూలీ చేసుకునేవారికి ఇది అదనపు భారంగా మారుతుంది.
**వాదన–2:** లేదు. ఎందుకంటే రెవెన్యూ శాఖకు ఇది మంచి ఆదాయ వనరు అవుతుంది.
13. **ప్రకటన:** రక్షణ రంగంలా విద్యను కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి తీసుకురావాలా?
**వాదన –1:** లేదు. విద్య రాష్ట్రానికి సంబంధించింది. దీన్ని రాష్ట్ర పరిధిలోనే ఉంచాలి.
**వాదన –2:** అవును. అన్ని రాష్ట్రాల్లో ఒకే విధమైన విద్యాభివృద్ధి సాధ్యపడాలంటే ఇది ఒక్కటే మార్గం.
14. **ప్రకటన:** వ్యవసాయంలో క్రిమి సంహారక మందుల వాడకం తగ్గించాలా?
**వాదన –1:** అవును. భూగర్భ జలాలు కలుషితం అవకుండా పరిరక్షించవచ్చు.
**వాదన –2:** కాదు. దీనివల్ల వ్యవసాయ ఉత్పత్తి తగ్గుతుంది.
15. **ప్రకటన:** ప్రజాస్వామ్యంలో అన్ని వార్తలు ప్రభుత్వ నియంత్రణలో ఉండాలా?
**వాదన –1:** అవును. ప్రత్యేకమైన వార్తలు మాత్రమే ప్రజల్ని కలవరపెడతాయి.
**వాదన –2:** కాదు. నియంత్రించిన వార్తలు విశ్వాసం కోల్పోతాయి.
16. **ప్రకటన:** ముంబైలో మళ్లీ పెద్ద పరిశ్రమల స్థాపన అవసరమా?
**వాదన –1:** అవును. వాటివల్ల కొత్తగా ఉద్యోగావకాశాలు లభ్యమవుతాయి.
**వాదన –2:** లేదు. వాటి వల్ల కాలుష్యం స్థాయి మరింత పెరుగుతుంది.
17. **ప్రకటన:** భారత్‌లో అన్ని రంగాల్లో కంప్యూటరీకరణ అవసరమా?
**వాదన –1:** అవును. వాటివల్ల పనినాణ్యత, కచ్చితత్వం పెరుగుతుంది.
**వాదన –2:** లేదు. దీనివల్ల ఉద్యోగాల్లో అసమానతలు పెరుగుతాయి. మానవ వనరులు నిరుపయోగం అవుతాయి.
18. **ప్రకటన:** విదేశాలతో నదుల అనుసంధానంపై ప్రణాళిక అవసరమా?
**వాదన –1:** అవును. ఎందుకంటే అతివృష్టి, అనావృష్టిలను ఎదుర్కొనొచ్చు.
**వాదన –2:** కాదు. ఎక్కువ ధనం ఖర్చు అవుతుంది.
19. **ప్రకటన:** మీడియాలో పొగాకు ఉత్పత్తుల ప్రకటనలను నిషేధించాలా?
**వాదన –1:** అవును. కేవలం ఇలా మాత్రమే ప్రజలను కేన్సర్ నుంచి రక్షించొచ్చు.
**వాదన –2:** లేదు. దీనివల్ల పొగాకు అమ్మకాలు తగ్గుతాయి.
20. **ప్రకటన:** ఎవరైతే డ్రగ్స్‌కు బానిసై ఇతరులను కూడా ఆ దురలవాట్లకు లోను చేస్తారో వారికి కఠిన శిక్షలు అమలు చెయ్యాలా?
**వాదన –1:** కాదు. ఎవరూ.. ఎవరి జీవితాన్ని ప్రభావితం చేయరు.
**వాదన –2:** అవును. ఎవరైతే వారి జీవితం తోపాటు ఇతరుల జీవితాన్ని కూడా నాశనం చేయాలనుకుంటారో వాళ్లు చాలా ప్రమాదం.
21. **ప్రకటన:** ఐదో తరగతి వరకు ఉండే అన్ని వార్షిక పరీక్షలు రద్దు చేయాలా?
**వాదన –1:** అవును. చిన్న వయసులో విద్యార్థులపై అధిక భారం మోపొద్దు. అలాంటి పరీక్షలు వారి శారీరక, మానసిక ఎదుగుదలపై దుష్ప్రభావం చూపుతాయి.
**వాదన –2:** కాదు. అలా చేస్తే విద్యార్థులు శ్రద్ధగా చదవలేరు. అయినప్పటికీ పై తరగతులకు వెళతారు. దీనివల్ల భవిష్యత్తులో చదవబోయేది సమస్యగా మారవచ్చు.
22. **ప్రకటన:** భారతదేశంలోని పత్రికలకు పూర్తి స్థాయిలో స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ఇవ్వాలా?
**వాదన –1:** అవును. దీనివల్ల ప్రజలు రాజకీయం గురించి పూర్తిగా తెలుసుకుంటారు.
**వాదన –2:** లేదు. దీనివల్ల అనేక సమస్యలు తలెత్తుతాయి.
23. **ప్రకటన:** మనదేశంలో వైద్యవృత్తిని జాతీయం చేయాలా?
**వాదన –1:** లేదు. ఏ దేశం ఇలాంటి ప్రజాస్వామ్య విరుద్ధ చర్యలు చేపట్టదు.
**వాదన –1:** అవును. దీనివల్ల అవినీతి వైద్య ప్రాక్టీషనర్‌లను తొలగించవచ్చు.

### సమాధానాలు

1) 1; 2) 4; 3) 1; 4) 2; 5) 1; 6) 1; 7) 1; 8) 3; 9) 1; 10) 2; 11) 3; 12) 2; 13) 1; 14) 2; 15) 2; 16) 4; 17) 4; 18) 4; 19) 3; 20) 2; 21) 2; 22) 1; 23) 3.

## టీఎస్‌పీఎస్సీ ఏఈఈ (మెకానికల్) - 2015లో అడిగిన ప్రశ్న

**సూచనలు:** నిర్ణయాలు తీసుకునే ముందు ఆ నిర్ణయాలకు ఆధారమైన వాదాల్లో ఏవి బలమైనవి, ఏవి బలహీనమైనవి అని తెలిసి ఉండటం అవసరం. బలమైన వాదాలు ప్రకటనలోని అంశానికి నేరుగా సంబంధం కలిగి ముఖ్యమైనవిగా కూడా ఉంటాయి. బలహీనమైన వాదాలు ప్రకటనలోని అంశానికి దూరంగా సంబంధం కలిగి ఉంటాయి. లేదా అల్పప్రాధాన్యం కలిగి ఉంటాయి.

ఈ ప్రశ్నలో భాగంగా ఒక ప్రకటన, రెండు వాదాలు ఇచ్చారు. ఇచ్చిన ప్రకటనను, వాదాలను పరిశీలించి ఇచ్చిన వాదం బలమైందో/బలహీనమైందో గుర్తించండి.

**ప్రకటన:** పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ప్రభుత్వం 'ట్యాబ్స్' ఇవ్వాలా?

**వాదం–1:** అవును. ట్యాబ్స్ వల్ల బాగా నేర్చుకోవడంతోపాటు మోసుకెళ్లే పుస్తకాల బరువు కూడా తగ్గుతుంది.

**వాదం–2:** లేదు. విద్యార్థులు 'ట్యాబ్స్'ను దుర్వినియోగపరుస్తారు.

1) వాదం–1 మాత్రమే బలమైంది
2) వాదం–2 మాత్రమే బలమైంది
3) రెండు వాదాలూ బలమైనవి కావు
4) రెండు వాదాలు బలమైనవి

**జవాబు: 1**

# What is the code name for 'WINDOWS 95'?

## Computer Network

A computer network consists of two or more autonomous computers that are connected together in order to share resources(files, printers, modem etc), share application, allow electronic communication etc.

A computer network includes the network operating system in the client and server machines, the cables, which connect different computers and all supporting hardware in between such as bridges, routers & switches. In wireless system, antennas and towers are also part of the network.

**Types of Computer Network:** Computer network are generally classified according to their structure and the area.

### Local Area Network (LAN)

In LAN, computers are connected locally within a room, building or in a small area. LAN can range from simple (two computers) to complex (hundred of computers and peripherals). LANs connect workstations and personal computers. User can share data as well as devices like printers, fax etc and can use LAN to communicate with each other, by sending e-mail or chatting.

BANK EXAMS

Computer Awareness

**Examples of LAN Technology:** Ethernet, Token Ring, and Fiber Distributed Data Interconnect (FDDI).

Characteristics of LAN are:

- Configured to small area i.e. it connects several devices over a distance of 5 to 10 KM.
- High Speed
- Low error rates
- Data and hardware sharing between users.
- Operates at speed ranging from 10 Mbps to 100 Mbps. Now a day's 1000 Mbps are available.

### Network Topology

Topology is physical arrangement of computer system in a network. Or refers to the shape of net works. Some of the most common network topologies are

### Bus topology

In bus topology, all devices are connected to a central cable, called the bus or backbone. The bus topology connects workstations using a single cable. Each workstation is connected to the next workstation in a point to point fashion. All workstation connect to the same cable. An extension to the bus topology is tree topology.

**Advantage of Bus topology:** Installation is easy and cheap. Connectio ns are simple and easy to use. Data can be transmitted from the both sides.

**Disadvantage of Bus topology:** A single fault in the cable stops all transmission. Fault identification is difficult.

### Ring topology

In ring topology, all devices are connected to one another in the shape of a closed loop; so that each device is connected directly to each other i.e. the ring topology connects workstations in a closed loop. Data is transmitted around the ring in one direction only. Each station passing on the data to the next station till it reaches its destination. The common implementation of this topology is token ring.

**Advantage of Ring topology:** Easy to install and modify the network and fault isolation is simplified.

**Disadvantage of Ring Topology:** Adding or removing computer disrupts the entire network. A break in the ring can stop the transmission in the entire network. Finding fault is difficult.

### Star Topology

Star topology uses a central hub through which, all components are connected. A central hub is the host computer and at the end of each connection is a terminal. Communication on the connecting links between the stations and the central station of star topology can be bi-directional and are point to point.

**Advantage of Star Topology:** Expansion or modification is easy. Single computer failure does not affect the network.

**Disadvantage of Star Topology:** Failure in the central hub brings the entire network to halt.

### Tree topology

Tree topology is LAN topology in which only one route exists between any two nodes on the network. It is similar to the star topology but the nodes are connected to the secondary hub, which in turn is connected to the central hub.

Advantage of Tree Topology: Installation and configuration of tree network is easy. Less expensive when compared to mesh topology.

Disadvantage of tree Topology: Failure in central hub brings the entire network to a halt. More cabling is required when compared to bus topology.

### Mesh topology

Devices are connected with many redundant interconnections between network nodes. In a well connected topology, every node has a connection to every other node in the network. Mesh topology are used in critical connection of host computers [typically telephone exchange]. Alternate path allow each computer to balance the load to other computer systems in the network by using more than one connection path available.

**Advantage of Mesh topology:** Failure in one of the computers does not affect the entire network. Privacy between computers is maintained as messages travel along dedicated path.

**Disadvantage of Mesh Topology:** Amount of caballing required is high. A large number of I/O ports are required.

## MODEL BITS

1. The property that, when classes are arranged in a hierarchy, each class assumes the attributes and methods of its ancestors is ____.
1) Generalization
2) Inheritance
3) Encapsulation
4) Information hiding
5) None of these
2. An E-R diagram is a graphic method of presenting ____.
1) Primary keys and their relationships
2) Primary keys and their relationships to instances
3) Entity classes and their relationships
4) Entity classes and their relationships to primary keys
5) None of these
3. ____ is a primary key of one file that also appears in another file.
1) Physical key 2) Primary key
3) Foreign key 4) Logical key
5) None of these
4. SMTP, FTP and DNS are applications of the ____ layer.
1) Data link
2) Network
3) Transport
4) Application
5) None of these
5. Which of the following is the smallest and fastest computer imitating human brain working?
1) Supercomputer
2) Quantum Computer
3) Param-10,000 4) IBM chips
5) None of these
6. Which of the following statement is wrong?
1) Windows XP is an operating system
2) Linux is owned and sold by Microsoft
3) Photoshop is a graphical design tool by Adobe
4) Linux is free and open source software
5) None of these
7. What is the full form of SDRM?
1) Shift Dynamic random access memory
2) Synchronous Dynamics random access memory
3) System Dynamic random access memory
4) Serial Dynamic random access memory
5) Synchronous Dynamic random access memory
8. First microprocessor was used in which of the following?
1) Computer 2) Calculator
3) Telephones 4) Printers
5) None of these
9. Which of the following transforms input data into output data?
1) Peripherals
2) RAM 3) ROM
4) CPU 5) None of these
10. BSNL, Reliance, Shaw cable, AOL, Tata Indicom all can be kept in which one of the following groups?
1) ISDN 2) IRC 3) ISP
4) ICONS 5) None of these
11. In windows XP, which shortcut is used you lock the computer?
1) Ctrl + L 2) Windows Key + k
3) Ctrl + K 4) Scroll Lock key
5) Windows Key + L
12. What is a 'tuple'?
1) Another name for a table in an RDBMS.
2) Another name for the key linking different tables in a database.
3) Initial seed value of field.
4) A row or record in a database table.
5) An attribute attached to a record
13. A spooler is a (n):
1) Location in memory that maintains the contents of a document until it prints out
2) Print job
3) Program that coordinates the print jobs that are waiting to print
4) Message sent from the printer to the operating system when a print job is completed
5) None of these
14. A scientific institution performing intensive mathematical operations for a complex model that required extremely powerful computing capabilities will most likely use a (n):
1) Supercomputer
2) PC
3) Mainframe
4) ISP
5) None of these
15. The process ___ involves automated study of consumer buying patterns in order to support marketing, inventory replenishment and pricing decisions.
1) Transaction processing
2) Data mining 3) Simulation
4) Information processing
5) None of these
16. Press the ____ button to have the window fill the entire screen.
1) Close
2) Maximize
3) Minimize
4) All of the above
5) None of these
17. What is the code name for 'WINDOWS 95'?
1) Snowball 2) Chicago
3) Win ball 4) Sparta
5) None of these
18. Which is not a language processor?
1) Compiler 2) Interpreter
3) Processor 4) Assembler
5) None of these
19. The first part of a complete URL is the needed to access the web resource.
1) Address 2) Name
3) Location 4) Protocol
5) None of these
20. ____ is known as POS scanner.
1) Bar code reader
2) Magnetic stripe reader
3) MICR 4) OCR
5) None of these

### KEY

| | | | |
|---|---|---|---|
| 1) 2 | 2) 3 | 3) 3 | 4) 4 |
| 5) 2 | 6) 2 | 7) 5 | 8) 2 |
| 9) 4 | 10) 3 | 11) 5 | 12) 4 |
| 13) 3 | 14) 1 | 15) 2 | 16) 2 |
| 17) 2 | 18) 3 | 19) 4 | 20) 1 |

# రాబడులను సమకూర్చేవి.. అసమానతలను తగ్గించేవి..

## కోశ విధానం

- ఆర్థర్ స్మిత్ నిర్వచనం ప్రకారం 'కోశ విధానం అంటే ప్రభుత్వం ఏ విధంగా ఆదాయ వ్యయాలను వినియోగించడం ద్వారా జాతీయ ఉత్పత్తి, ఉద్యోగిత మీద వాంఛనీయ ప్రభావాలను తగ్గిస్తూ అభిలషణీయమైన ప్రభావాలను పెంచుతుంది' అని చెప్పవచ్చు.
- డిర్క్ జె. వాల్ఫ్‌సన్ అప్టీలీ ప్రకారం 'పబ్లిక్, సెమీ పబ్లిక్ సంస్థల్లో ప్రభుత్వ వ్యయం, వనరుల పంపిణీ, వడ్డీరేటు ఆధారపడి ఉంటాయి. ద్రవ్య విధానం ద్రవ్య పరిమాణం గురించి తెలియజేస్తే కోశవిధానం ద్రవ్య ఆధారాలు, వ్యయం మొదలైన అంశాల గురించి తెలియజేస్తుంది.
- 1929లో వచ్చిన అతి పెద్ద ఆర్థిక మాంద్యం తర్వాత ప్రభుత్వ ఆర్థిక విధానాల రూపురేఖలు మారాయి. ఆర్థిక మాంద్య కాలంలో ద్రవ్య విధానం కంటే కోశ విధానమే సమర్థంగా పనిచేస్తుంది. ప్రభుత్వ ఆర్థిక విధానంలో కోశ విధానం అత్యంత ప్రాధాన్యం కలిగినదిగా గుర్తించబడింది.
- ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థలో పన్నుల విధింపు ప్రభుత్వ వ్యయం, ప్రభుత్వ రుణం మొదలైన విషయాలు ఏ విధంగా నిర్ణయమవుతాయో తెలిపే విధానాన్ని కోశవిధానం అంటారు.
- కోశ విధానం ప్రభుత్వానికి సంబంధించిన అన్ని ఆర్థిక అంశాలను అంటే ప్రభుత్వ వ్యయాలు, ప్రభుత్వ రుణాలు, పన్నుల విధింపుతో పాటు స్థూల ఆర్థిక అంశాలైన జాతీయాదాయం, ఉత్పత్తి, ధరల స్థిరత్వం మొదలైన అన్ని అంశాల ప్రభావాలను కోశవిధానం పరిశీలిస్తుంది.
- మరో విధంగా చెప్పాలంటే దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం కోశ విధానం బడ్జెట్ సాధనాలైన పన్నులు, ప్రభుత్వ రుణం, ప్రభుత్వ వ్యయం గురించి తెలియజేస్తుంది.
- ద్రవ్య విధానం కోశ విధానం ఒక దానిపై ఒకటి ఆధారపడి ఉంటాయి. ద్రవ్య విధానం ద్రవ్య పరిమాణం గురించి ప్రభుత్వానికి చెందినది, ద్రవ్య విధానం ఆర్‌బీఐ (ద్రవ్య అధికారులు)కి చెందినది.

**కోశ విధానం- లక్ష్యాలు**

- ధరలు స్థిరత్వాన్ని సాధించడం. అంటే ద్రవ్యోల్బణ, ప్రతిదవ్యోల్బణ ప్రభావాలు తగ్గించడం
- ఆర్థికాభివృద్ధిని సాధించడం
- ఆదాయ పునఃపంపిణీ ద్వారా అసమానతలు తగ్గించడం
- ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచి ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం
- సమర్థవంతమైన వనరుల కేటాయింపుల ద్వారా సాంఘిక, ఆర్థిక అవసరాలను తీర్చడం
- వినియోగాన్ని నియంత్రించి పొదుపు, పెట్టుబడులను పెంపొందించడం

**కోశ విధాన అమలు- వైఫల్యాలు**

- కోశ లోటు విధానం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ పరిస్థితులకు దారి తీసి ధరల పెరుగుదలకు విదేశీ మారక చెల్లింపుల శేషంలో అసమానతలు అంతర్జాతీయ అస్థిరతకు కారణమయ్యాయి.
- పన్నుల వ్యవస్థలోని పోకడలు ప్రత్యక్ష పన్నుల ఉద్పాదకతను పెంచడంలో విఫలమయ్యాయి.
- పెరుగుతున్న అభివృద్ధేతర వ్యయం ధరల పెరుగుదలకు, ద్రవ్యోల్బణ పరిస్థితుల ప్రభావాలను ఎక్కువ చేశాయి.
- ప్రభుత్వ రంగ సంస్థల పనితీరు నిరాశాజనకంగా మారి ప్రభుత్వ పెట్టుబడుల నుంచి రుణాత్మక ఫలితాలు ఎదురయ్యాయి.
- ఈ కారణాల వల్ల ఆర్థిక వ్యవస్థలో ఆదాయ, సంపద పంపిణీలో అసమానతలు పెరిగి పన్ను ఎగవేత పరిస్థితులకు దారి తీశాయి.

**కోశ విధానం - సాధనాలు**

**కోశ విధానం సాధనాలు:** ప్రభుత్వ పన్నులు, ప్రభుత్వ, వ్యయం, ప్రభుత్వ రుణం, బడ్జెట్

- లోటు బడ్జెట్‌ను ఆర్థిక మాంద్యకాలంలో ఆర్థిక సుస్థిరతకు ఉపయోగిస్తారు.
- ప్రభుత్వ వ్యయం అనేది ఆర్థికాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అంతేగాక సుస్థిర ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడుతుంది.
- ప్రభుత్వ రుణం అనేది భారీ పరిశ్రమల స్థాపనకు ఆర్థిక వ్యవస్థలో అదనంగా ద్రవ్యరాశిని స్వీకరించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించేందుకు దోహదపడుతుంది.
- పన్ను రాబడులనేది ఆర్థిక వ్యవస్థలో సుస్థిరత సాధించే సాధనంగా ఉపయోగపడుతుంది. పన్నులు అనేవి రాబడులను సమకూర్చుతాయి. అంతేగాక ఆదాయ అసమానతలను తగ్గిస్తాయి. అనవసర వినియోగం తగ్గించి వనరుల అభిలషణీయ రంగాలకు మళ్లేటట్లు ఉపయోగపడతాయి.

**కోశ సాధనాల ద్వారా ద్రవ్యోల్బణ, ప్రతిద్రవ్యోల్బణాలను నియంత్రించవచ్చు.**




| కోశసాధనాలు పన్నులు పన్నులు | ద్రవోల్బణ కాలం ప్రత్యక్ష పన్నులు పెంచుతుంది | ప్రతిద్రవ్యోల్బణ కాలం ప్రత్యక్ష పన్నులను తగ్గిస్తుంది |
|---|---|---|
| ప్రభుత్వ వ్యయం | ప్రభుత్వం వ్యయాన్ని తగ్గిస్తుంది | పెంచుతుంది |
| ప్రభుత్వ రుణం | ప్రజల నుంచి రుణాల స్వీకరణ | పాత రుణాలు ప్రజలకు చెల్లించాలి |
| బడ్జెట్ | మిగులు బడ్జెట్ అవలంబించడం | లోటు బడ్జెట్ లభించడం |

పోటీ పరీక్షల ప్రత్యేకం
ఎకానమీ

**భారతదేశంలో కోశ బాధ్యత**

- 990 నాటికి ప్రపంచంలోని చాలా దేశాలు ఆర్థిక సమతౌల్యాన్ని సాధించడంలో విఫలమయ్యాయి. నూతన సంప్రదాయ ఆర్థికవేత్తల సమతౌల్య బడ్జెట్ భావన అంతర్జాతీయంగా ఆమోదించారు. ఈ సందర్భంలో ప్రభుత్వాలు, చట్టబద్ధ బాధ్యతను విధించుకోవడం ద్వారా ఆర్థిక సమతౌల్యాన్ని సాధించాల్సిన అవసరం ఏర్పడింది.
- 1980 దశకం మధ్యలో విత్త సమతౌల్యాన్ని సాధించే దిశగా అమెరికా చర్యలు తీసుకుంది. విత్త సమతౌల్యాన్ని సాధించడం కోసం Balanced Budget and Emerging Dificit control act ను తీసుకువచ్చి ఫెడరల్ ప్రభుత్వ లోటును నిర్దిష్ట కాలంలో సున్నకు తీసుకురావాలని పేర్కొన్నది. 2000 సంవత్సరంలో లోక్‌సభలో అప్పటి ఆర్థికమంత్రి యశ్వంత్ సిన్హా FRBM Billను ప్రవేశపెట్టాడు. ఈ బిల్లు దీర్ఘ కాల స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని సాధించాలని పేర్కొన్నది.

**FRBM చట్టం-2003 (కోశ బాధ్యత బడ్జెట్ నిర్వహణ చట్టం)**

- దీన్ని Fiscal Responsibility and Management Act అంటారు.
- FRBM చట్టం-2003లో ఏర్పాటు చేశారు. ఈ చట్టం అమలు విధి విధానాలపై తగు సూచనలు చేయడం కోసం 2003, సెప్టెంబర్ 1న విజయ్ ఎ.కేల్కర్ అధ్యక్షతన Task Force నియమించారు. 2004, జూలై 5 నుంచి FRBM చట్టం అమల్లోకి వచ్చింది.

**FRBM చట్టంలోని ముఖ్యాంశాలు**

- రెవెన్యూ లోటు, కోశ లోటు నియంత్రణ, పన్ను-GDP నిష్పత్తిని పెంచుకునే మార్గాలను సూచిస్తూ ఈ చట్టం రూపొందించారు.
- ఈ చట్టం ప్రకారం కోశలోటు (FD)ను ప్రతి సంవత్సరం 0.3% చొప్పున తగ్గిస్తూ 2008-09- నాటికి GDPలో 3 శాతానికి పరిమితం చేయాలి. 2007-08 నాటికి GDPలో కోశ లోటు 2.5 శాతానికి తగ్గించినప్పటికి ఆర్థిక మాంద్యం కారణంగా తరువాత కాలంలో మళ్లీ పెరిగింది.
- రెవెన్యూ లోటు RD ను ప్రతి సంవత్సరం 0.5 శాతం చొప్పున తగ్గిస్తూ 2009, మార్చి 31 నాటికి GDPలో 0 శాతానికి తగ్గించాలి.
- పన్ను GDP నిష్పత్తిని 25 శాతానికి పెంచాలి.
- ప్రభుత్వం చేసే అంతర్గత దేశీయ రుణాలు GDPలో 60 శాతం మించరాదు.
- FD, RD లను తగ్గించడానికి ప్రభుత్వం తీసుకోబోయే చర్యలను బడ్జెట్ ప్రసంగంలో పార్లమెంటుకు నివేదించాలి.

**గమనిక :** FRBM చట్టాన్ని అమలు చేసిన మొదటి రాష్ట్రం - ఆంధ్రప్రదేశ్

- FRBMA Review committee
- FRBM చట్టం-2003 అమలు, తీరు సాధించిన పురోగతి, భవిష్యత్తులో తగు సూచనలు చేయడానికి 2016, మే 17న FRBMA రివ్యూ కమిటీ నియమించబడింది. ఈ కమిటీ తన నివేదికను 2017 జనవరి లో సమర్పించింది.

**గమనిక :** FRBM Actను అమలు చేసిన మొదటి రాష్ట్రం - ఆంధ్రప్రదేశ్

**కమిటీ నిర్మాణం**

**చైర్మన్ :** NK సింగ్

**సభ్యులు :** డా. ఉర్జిత్ పటేల్, డా. రతన్ రాయ్ , అరవింద్ సుబ్రమణ్యం, సుమిత్ బోస్

**ఈ నివేదికలో ముఖ్యాంశాలు**

1. 2017 నాటికి కేంద్ర ప్రభుత్వ కోశలోటు జీడీపీలో 3.5 శాతంగా ఉంది. 2023 నాటికి దీన్ని 2.5 శాతం లోపు తగ్గించాలి.
2. 2017 నాటికి కేంద్ర ప్రభుత్వ రెవెన్యూ లోటు జీడీపీలో 2.3 శాతంగా ఉంది. కాబట్టి ప్రతి సంవత్సరం దశల వారీగా 0.25 శాతం పాయింట్లను తగ్గిస్తూ 2023 నాటికి దీనికి 0.8 శాతం వరకు తగ్గించాలి.
3. 2017 నాటికి దేశంలోని మొత్తం ప్రభుత్వం రుణాలు జీడీపీలో 70.4 శాతంగా ఉన్నవి.
- ఇందులో... 1. GDPలో కేంద్ర రుణాల వాటా: 49.4 శాతం
2. GDPలో రాష్ట్రాల రుణాల వాటా 20 శాతం
4. 2023 నాటికి దేశంలో మొత్తం అప్పులు GDP లో 60 శాతం తగ్గించాలి. ఇందులో కేంద్రం వాటా -40 శాతం, రాష్ట్రాల వాటా -20 శాతం ఉండాలి.
5. ప్రస్తుతం అమలవుతున్న FRBM చట్టం స్థానంలో నూతన చట్టాన్ని తీసుకురావాలి. అంతే కాకుండా ప్రభుత్వానికి సలహా ఇచ్చేందుకు Fiscal Council ను ఏర్పాటు చేయాలి. ఈ కౌన్సిల్ జీడీపీ పెరుగుదల, వస్తు ధరలు, Tax buogancy లపై సలహాలు, సూచనలు ఇస్తుంది.
6. కోశ, ద్రవ్య విధానాలు స్థూల ఆర్థిక స్థిరత్వానికి ఒకదానికొకటి పూరకంగా ఉండాలి.
7. 2020, మార్చి 31 నాటికి కేంద్ర ప్రభుత్వ జీడీపీలో కోశ లోటును 3 శాతానికి తీసుకురావాలని, 2022-23 నాటికి 2.5 శాతానికి తీసుకురావాలని సూచించింది.
8. కేంద్ర వ్యయం కంటే రాష్ట్రాలన్నింటి వ్యయం ఎక్కువగా ఉంది. కాబట్టి ఇవి కూడా ప్రస్తుతం ఉన్న 21 శాతం నుంచి రాష్ట్ర రుణ నిష్పత్తిని 20 శాతానికి తగ్గించాలి.

- FRBM చట్టం మాడ్యుల్ వల్ల జీడీపీలో 15.6 శాతం వ్యయంగా కేటాయించారు. గతంలో వ్యయం ఎప్పుడూ 13.5 శాతానికి మించలేదు. FRBM చట్టం ప్రకారం కోశ లోటు జీడీపీలో 3.0 శాతానికి మించకూడదు. అయితే 2021-22 బడ్జెట్‌లో ఈ లోటు 6.8 శాతంగా పెంచారు.

**గమనిక :** 14వ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం రెవెన్యూ లోటు జీరో శాతం సాధించిన ఆరు రాష్ట్రాల, కోశ లోటును 3.5 శాతం వరకు కలిగి ఉండే సడలింపును ఇచ్చారు.

(6 రాష్ట్రాలకు 3 శాతం)

| | |
|---|---|
| 1. ఒడిశా | 2. ఛత్తీస్‌గఢ్ |
| 3. మధ్యప్రదేశ్ | 4. తెలంగాణ |
| 5. కర్ణాటక | 6. బీహార్ |

- కరోనా మహమ్మారి తర్వాత అధిక ఆర్థిక లోటు GDP నిష్పత్తి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశాలకు ఆందోళన కలిగించినప్పటికీ ద్రవ్యోల్బణ, GDP నిష్పత్తులు అధిక వృద్ధిని కలిగి ఉన్నాయి.
- ఆర్థిక సంవత్సరం 2020-21లో ద్రవ్యలోటు GDP శాతం 45 శాతం, 2021-22లో 8 శాతంగా, 2022-23లో 6.3 శాతంగా ఉన్నప్పటికీ గత సంవత్సరంతో పోల్చితే తక్కువగా ఉంది. వాస్తవ ద్రవ్యలోటు 2020-21లో 4.7, 2021-22లో 9.2 శాతం 2022-23లో 6.7 శాతం నమోదయ్యింది. అంటే వాస్తవంగా ఊహించిన దాని కంటే చాలా తక్కువగా ఉంది.

జీనియస్ పబ్లికేషన్స్ ,
హైదరాబాద్

## విద్య, ఉద్యోగ సమాచారం

### రైల్వేలో 1036 ఖాళీలు..

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రైల్వే జోన్లలో ఉన్న కింది ఖాళీల భర్తీకి సెంట్రలైజ్డ్ ఎంప్లాయ్‌మెంట్ నోటిఫికేషన్‌ను రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ విడుదల చేసింది.

- **మొత్తం ఖాళీలు:** 1036
- **పోస్టులు:** పీజీటీ, సైంటిఫిక్ సూపర్‌వైజర్, టీజీటీ, చీఫ్ లా అసిస్టెంట్, సైంటిఫిక్ అసిస్టెంట్, లైబ్రేరియన్, మ్యూజిక్ టీచర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 6
- **వెబ్‌సైట్:** www.rrbsecunderabad.gov.in

### ఈఎస్ఐసీలో...

హైదరాబాద్‌లోని ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 49
- **పోస్టులు:** ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, సీనియర్ రెసిడెంట్, అడ్జంట్ ఫ్యాకల్టీ
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీలు:** డిసెంబర్ 27-30 మధ్య నిర్వహిస్తారు
- **వెబ్‌సైట్:** https://www.esic.gov.in

### పవర్‌గ్రిడ్‌లో...

పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 63
- **పోస్టులు:** ఆఫీసర్ ట్రెయినీ (ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్, సోషల్ మేనేజ్‌మెంట్, హెచ్‌ఆర్, పబ్లిక్ రిలేషన్స్)
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 24
- **వెబ్‌సైట్:** https://ugcnet.nt.ac.in

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : పాలిటీ, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# దిక్సూచిని మొదటిసారి ఉపయోగించిన దేశం?

డిసెంబర్ 19 తరువాయి

పోటీ పరీక్షల ప్రత్యేకం
ఫిజిక్స్



57. కింది జంతువుల్లో ఏది భావ వ్యక్తీకరణకు పరశ్రవ్య ధ్వనులను ఉపయోగించుకొంటాయి?
1) ఏనుగు 2) గబ్బిలం
3) కుక్క 4) ఖడ్గమృగం
58. గాలిలో ధ్వని వేగం?
1) v = v/λ 2) v = λ/v
3) v = vλ 4) పైవేవీ కావు
59. శృతి దండం పిచ్ దేనిపై ఆధారపడి ఉంటుంది?
1) కంపన పరిమితి 2) తరంగ దైర్ఘ్యం
3) పౌనః పున్యం 4) భుజాలపొడవు
60. గాలిలో ధ్వని తరంగం...?
1) తిర్యక్ 2) అనుదైర్ఘ్య
3) ఏదీకాదు 4) 1, 2
61. మొదటిసారి గాలిలో ధ్వని ప్రసారాన్ని పూర్తిగా వివరించింది?
1) హెర్ట్జ 2) గెలీలియో
3) న్యూటన్ 4) డీసీ మిల్లర్
62. శబ్ద తీవ్రతకు ప్రమాణం?
1) హెర్ట్జ 2) మీటర్
3) డెసిబెల్ 4) నానోమీటర్
63. రెండు ద్రోణుల మధ్య దూరాన్ని ఏమంటారు?
1) కంపన పరిమితి 2) తరంగదైర్ఘ్యం
3) పౌనః పుణ్యం 4) పిచ్
64. స్త్రీలలో స్వర తంతుల పొడవు?
1) 30 mm 2) 20 mm
3) 15 m 4) 15 mm
65. విరామస్థానం నుంచి వస్తువు పొందే గరిష్ఠ స్థాన భ్రంశం?
1) కంపన పరిమితి 2) పౌనఃపుణ్యం
3) ఆవర్తనకాలం 4) తీవ్రత
66. 20 డిగ్రీల సెల్సియస్ నీటిలో ధ్వని వేగం?
1) 331.5 మీ/సె 2) 1435 మీ/సె
3) 1487 మీ/సె 4) 343.2 మీ/సె
67. ధ్వనిని గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని ఏమంటారు?
1) కాస్మాలజీ 2) దృశాశాస్త్రం
3) అకౌస్టిక్స్ 4) జెరంటాలజీ
68. 'సోనార్' పద్ధతిలో ఉపయోగించే ధ్వని తరంగాలు?
1) పరశ్రవ్యాలు 2) శ్రవ్యతరంగాలు
3) అతిధ్వనులు 4) ఏదీకాదు
69. కింది వాటిలో గాలిలో ధ్వని వేగం ఆధారపడని అంశం?
1) సాంద్రత 2) ఉష్ణోగ్రత
3) పవన వేగం 4) పీడనం
70. కారు హారన్ ధ్వని తీవ్రత?
1) 100 dB 2) 110 dB
3) 60 dB 4) 120 dB
71. ధ్వని తీవ్రత ఎంత దాటితే ధ్వని కాలుష్యం ఏర్పడుతుంది?
1) 00 dB 2) 82 dB
3) 60 dB 4) 120 dB
72. ధ్వనిని, ప్రతిధ్వనిని స్పష్టంగా వినడానికి ఉండాల్సిన కనీస కాల వ్యవధి?
1) 0.2 సె 2) 0.5 సె
3) 1 సె 4) 0.1 సె
73. శృతిదండాన్ని కనుగొన్న శాస్త్రవేత్త?
1) హెర్ట్జ 2) గెలీలియో
3) న్యూటన్ 4) జాన్ షోర్
74. పిల్లనగ్రోవి, రేడియో వంటి సాధనాలు ఏ ధర్మం ఆధారంగా పనిచేస్తుంది?
1) ప్రతినాదం 2) ధ్వనిపరావర్తనం
3) అనునాదం 4) ప్రతిధ్వని
75. ఇనుములో ధ్వనివేగం గాలిలో ధ్వనివేగం కంటే ఎన్నిరెట్లు ఎక్కువగా ఉంటుంది?
1) 43 2) 14
3) 12 4) 15
76. ధ్వని కాలుష్యం ఎక్కువగా ఏర్పడితే వచ్చే వ్యాధి?
1) ఫ్లోరోసిస్ 2) నిహెల్
3) క్యాటరాక్ట్ 4) బ్రాంకైటిస్
77. కింది వాటిలో పిచ్ ఎక్కువగా కలిగిన జీవి?
1) సింహం 2) పిల్లవాడు
3) పురుషుడు 4) కీటకం
78. శృతిదండాన్ని ఏ పదార్థంతో తయారు చేస్తారు?
1) స్టెయిన్‌లెస్ స్టీల్ 2) నైక్రోమ్
3) ఇన్వాలస్టీల్ 4) మాగ్నాలియం
79. స్థిరవిద్యుత్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) గాల్వాని 2) గిల్బర్ట్
3) థేల్స్ ఆఫ్ మిలస్ 4) మైఖేల్ ఫారడే
80. నిర్జల ఘటంలో ఆనోడ్‌గా ఉపయోగించే పదార్థం?
1) జింక్ 2) రాగి
3) గ్రాఫైట్ 4) రబ్బర్
81. వలయంలో రక్షణపరికరం?
1) బ్యాటరీ 2) బల్బ్
3) స్విచ్ 4) ఫ్యూజ్
82. జంతువుల దేహంలో విద్యుత్ ఉంటుందని భావించిన శాస్త్రవేత్త?
1) బెంజిమన్ ఫ్రాంక్లిన్
2) గాల్వాని 3) గిల్బర్ట్
4) ఫారడే
83. 2Ω, 4 Ω, 6Ω ల నిరోధాలను శ్రేణి, సమాంతరంగా కలిపినప్పుడు ఫలిత నిరోధాలు వరుసగా?
1) 12Ω, 12/11 Ω
2) 12/11 Ω, 12 Ω
3) 11Ω, 11/12 Ω
4) 11/12Ω, 12 Ω
84. Ω నియమాన్ని పాటించేవి?
1) లోహవాహకాలు
2) వాయువాహకాలు
3) అర్ధవాహకాలు 4) పైవన్నీ
85. పొటన్షియల్ బేధానికి SI ప్రమాణం?
1) ఆంపియర్ 2) ఓమ్
3) ఓమ్-మీటర్ 4) ఓల్ట్
86. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.
ఎ. శ్రేణి సంధానంలో ప్రతి విద్యుత్ పరికరం నుంచి ఒకే విద్యుత్ ప్రవహిస్తుంది
బి. సమాంతర సంధానంలో ప్రతి విద్యుత్ పరికరంపై పొటన్షియల్ భేదం ఒకేలా ఉంటుంది
1) ఎ, బి సరైనవి
2) ఎ సరైనది, బి కాదు
3) ఎ కాదు, బి సరైనది
4) ఎ, బి సరికావు
87. విశిష్ట నిరోధక దేనిపై ఆధారపడుతుంది?
1) పదార్థ స్వభావం
2) మధ్యచ్ఛేదవైశాల్యం
3) వాహకపొడవు 4) పైవన్నీ
88. కింది ఏ వాహకాలకు V-I గ్రాఫ్ సరళ రేఖగా ఉంటుంది?
1) ఎల్ఈడీ 2) డయోడ్
3) ఇనుము 4) పైవన్నీ
89. కింది ఏ నియమం శక్తినిత్యత్వ నియమాన్ని అనుసరిస్తుంది?
1) జంక్షన్ నియమం
2) లూప్ నియమం
3) 1, 2 4) లెంజ్ నియమం
90. బల్బ్, ఫ్యాన్, టీవీలను ఏ విధంగా అనుసంధానం చేస్తారు?
1) శ్రేణి 2) సమాంతర
3) రెండూ 4) పైవేవీ కావు
91. 1KWH అంటే ఎన్ని జౌల్స్?
1) $3.6x10^5$ 2) $3x10^5$
3) $3.6x10^6$ 4) $3x10^6$
92. 12V బ్యాటరీ, 2A విద్యుత్ ప్రవాహాన్ని వలయంలోకి పంపుతుంది. ఆ వలయం ఫలిత నిరోధం ఎంత?
1) 6Ω 2) 2Ω
3) 4Ω 4) 24Ω
93. విద్యుత్ శక్తిని యాంత్రిక శక్తిగా మార్చే పరికరం?
1) మోటార్ 2) జనరేటర్
3) స్విచ్ 4) బ్యాటరీ
94. వోల్టాఘటంలో ఏ శక్తి విద్యుత్ శక్తిగా మారుతుంది?
1) యాంత్రికశక్తి 2) రసాయన శక్తి
3) ఉష్ణశక్తి 4) అయస్కాంతశక్తి
95. కింది వాటిలో విద్యుద్వాహకం కానిది?
1) కుళాయి నీరు 2) నదీ జలం
3) స్వేదన జలం
4) లవణాలు కలిగిన నీరు (మినరల్ వాటర్)
96. కాపర్ సల్ఫేట్ సాధారణ నామం?
1) మైలుతుత్తం 2) నవాసారం
3) సురేకారం 4) నాఫ్తలీన్
97. ఎలక్ట్రాన్ ఆవేశం కులూంబ్‌లలో?
1) $1.602x10^{19}$
2) $1.602x10^{11}$
3) $1.602x10^{-11}$
4) $1.602x10^{-19}$
98. తినుబండారాలను నిలువ చేసే ఇనుపడబ్బాలకు ఏ లోహాన్ని పూతగా ఉపయోగిస్తారు?
1) జింక్ 2) అల్యూమినియం
3) తగరం 4) క్రోమియం
99. వంతెనలకు ఉపయోగించే ఇనుముపై ఏ లోహాన్ని పూతగా పూస్తారు?
1) జింక్ 2) నికెల్
3) అల్యూమినియం 4) క్రోమియం
100. విద్యుత్ జనరేటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) విలియం బర్డ్స్ 2) మైఖేల్ ఫారడే
3) లూయిగాల్వాని 4) వోల్టా
101. కింది వాటిలో సహజ అయస్కాంతం?
1) లోడ్ స్టోన్స్
2) గుర్రపునాడ అయస్కాంతం
3) దండాయస్కాంతం
4) పైవన్నీ
102. సహజ అయస్కాంతాన్ని మొదట గుర్తించిన గొర్రెల కాపరి?
1) కోపర్నికస్ 2) మాగ్నస్
3) మెగ్నీషియం 4) థామ్సన్
103. దిక్సూచిని మొదటిసారి ఉపయోగించిన దేశం?
1) చైనా 2) భారతదేశం
3) రష్యా 4) గ్రీస్
104. అయస్కాంతపదార్థం అయస్కాంతంగా ప్రవర్తించడానికి కారణం?
1) అయస్కాంతబలం
2) ధ్రువాలు
3) అయస్కాంతప్రేరణ
4) ఏదీకాదు
105. సౌండ్ బాక్స్‌లో ఏ రకమైన అయస్కాంతం ఉంటుంది?
1) దండయస్కాంతం
2) గుర్రపునాడయస్కాంతం
3) వలయకారపు అయస్కాంతం
4) బిళ్ల అయస్కాంతం
106. అయస్కాంత క్షేత్రం అనేది?
1) ఏకమితయం 2) ద్విమితయం
3) త్రిమితయం 4) 1 లేదా 2
107. యాంత్రిక శక్తిని విద్యుత్ శక్తిగా మార్చేది?
1) మోటార్ 2) జనరేటర్
3) స్విచ్ 4) బ్యాటరీ
108. విద్యుత్ ప్రవహిస్తున్న తీగ దగ్గర ఉంచిన దిక్సూచిలో సూచిక కదలడాన్ని గమనించిన శాస్త్రవేత్త?
1) ఆయిర్ స్టెడ్ 2) ఫారడే
3) మాక్స్‌వెల్ 4) లెంజ్
109. అయస్కాంత అభివాహానికి ఎస్.ఐ. ప్రమాణం?
1) వెబర్/సెం.మీ$^2$ 2) వెబర్/సెం.మీ
3) వెబర్ 4) టెస్లా
110. అయస్కాంత అభివాహసాంద్రతకు ప్రమాణం?
1) వెబర్ 2) మాక్స్‌వెల్
3) టెస్లా 4) గాస్
111. 1 టెస్లా అంటే ఎన్ని 'గాస్'తో సమానం?
1) 10^2 2) 10^4
3) 10^-4 4) 10^-2
112. అయస్కాంత బలరేఖలు అయస్కాంతం బయట ఎక్కడనుంచి ఎక్కడికి ప్రయాణిస్తాయి?
1) ఉత్తర నుంచి దక్షిణ
2) దక్షిణ నుంచి ఉత్తర
3) కేంద్రం నుంచి ఉత్తర
4) కేంద్రం నుంచి దక్షిణ
113. విద్యుదయస్కాంత ప్రేరణను ప్రతిపాదించింది?
1) ఆయిల్ స్టెడ్ 2) ఫారడే
3) వెబర్ 4) ఈవింగ్
114. ఇప్పటివరకు తెలిసిన అయస్కాంత పదార్థాల్లో బలమైనది?
1) గెడలోనియం 2) డిస్ప్రోసియం
3) నియోడైమియం 4) కోబాల్ట్
115. కింది వాటిలో డయా అయస్కాంత పదార్థానికి ఉదాహరణ?
1) ఆక్సిజన్ 2) కాపర్ సల్ఫేట్
3) ప్లాస్టిక్ 4) బిస్మత్
117. మేగ్నటో థర్మామీటర్‌లో వాడే ఉష్ణమాపక ద్రవం ఏది?
1) $H_2$ 2) He
3) Ne 4) Hg
117. బలమైన అయస్కాంతాలను కింది పద్ధతిలో తయారుచేస్తారు?
1) ప్రేరణ పద్ధతి 2) ఏకస్పర్శా
3) ద్విస్పర్శా 4) విద్యుత్ పద్ధతి
118. తాత్కాలిక అయస్కాంతాలను తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
1) మాంగనీస్ 2) ఉక్కు
3) మెత్తని ఇనుము 4) ఆల్నికో
119. అయస్కాంత భ్రమకానికి ప్రమాణం?
1) వెబర్ 2) గాస్
3) వెబర్ - మీటర్ 4) వెబర్.మీ$^2$
120. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత యామ్యోత్తర రేఖల మధ్య కోణాన్ని ఏమంటారు?
1) అవపాతం 2) సందిగ్ధ కోణం
3) అయస్కాంత కోణం 4) దిక్పాతం
121. ఒక ప్రదేశంలోని అవపాతాన్ని కొలిచే పరికరం?
1) సన్ డయల్ 2) డిప్ సర్కిల్
3) ఓడో మీటర్ 4) దిక్సూచి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 58.3 | 59.4 | 60.2 | 61.3 |
| 62.3 | 63.2 | 64.4 | 65.1 |
| 66.3 | 67.3 | 68.3 | 69.4 |
| 70.2 | 71.2 | 72.4 | 73.4 |
| 74.3 | 75.4 | 76.2 | 77.4 |
| 78.3 | 79.3 | 80.3 | 81.4 |
| 82.2 | 83.1 | 84.1 | 85.4 |
| 86.1 | 87.4 | 88.3 | 89.2 |
| 90.2 | 91.3 | 92.1 | 93.1 |
| 94.2 | 95.3 | 96.1 | 97.4 |
| 98.3 | 99.1 | 100.2 | 101.1 |
| 102.2 | 103.1 | 104.3 | 105.4 |
| 106.3 | 107.2 | 108.1 | 109.3 |
| 110.4 | 111.2 | 112.1 | 113.2 |
| 114.3 | 115.4 | 116.2 | 117.4 |
| 118.3 | 119.3 | 120.4 | 121.2 |

ప్రవంతి,
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్


# స్వరాజ్ పార్టీ

దేశంలో సహాయ నిరాకరణోద్యమం ఉద్ధృతంగా జరుగుతున్న సమయంలో జరిగిన చౌరీచౌరా సంఘటన గాంధీజీని కలచివేసింది. ఈ ఘటనతో ఆయన ఉద్యమాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.

❖ బార్డోలీలో తలపెట్టిన పన్నుల నిరాకరణోద్యమం ఆగిపోయింది. దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఉద్యమం నీరుగారిపోయింది.

❖ ఈ నిర్ణయం పట్ల జాతీయ నాయకులు గాంధీపై బాహాటంగానే విమర్శలు చేశారు.

❖ ఈ సమయంలో జైళ్లలో ఉన్న లజపతిరాయ్, మోతీలాల్ నెహ్రూ లాంటి ప్రముఖులు గాంధీ నిర్ణయాన్ని విమర్శిస్తూ లేఖలు రాశారు. చౌరీచౌరా సంఘటన విచారకరమైనదే అయినా నిరాకరణోద్యమాన్ని నిలిపివేయకుండా ఉండాల్సిందని ఆ లేఖల్లో స్పష్టం చేశారు.



❖ బ్రిటిష్ ప్రభుత్వం గాంధీజీపై పలు నేరాలు మోపి ఆయన్ను అరెస్ట్ చేసింది. అహ్మదాబాద్‌లో విచారణ సందర్భంగా గాంధీ తనపై మోపిన అభియోగాలన్నింటినీ అంగీకరించి తనకు కఠినమైన శిక్ష విధించాలని కోరారు. గాంధీజీకి ఆరేళ్ల శిక్ష విధించారు.

❖ గాంధీ నిర్ణయంతో విభేదించిన నాయకులతో ఒక ఉపసంఘం ఏర్పడింది. దేశంలోని పరిస్థితులు శాసనోల్లంఘన లేదా మరేదైనా ఉద్యమానికి అనుకూలంగా ఉన్నాయా లేదా అని పరిశీలించడానికి దీన్ని ఏర్పాటు చేశారు.

❖ మోతీలాల్ నెహ్రూ, డా. అన్సారీ, రాజాజీ, కస్తూరి రంగ అయ్యంగార్ మొదలైన ప్రముఖులున్న ఉపసంఘం దేశ పరిస్థితులను అధ్యయనం చేసేందుకు పర్యటన మొదలుపెట్టింది.

❖ గుంటూరు రైల్వే స్టేషన్‌లో వీరికి స్వాగతం చెప్పడానికి వచ్చిన 200 మంది స్వచ్ఛంద సేవకులను ప్రభుత్వం అరెస్ట్ చేసింది.

❖ ప్రభుత్వ వైఖరిని గ్రహించిన ఉపసంఘం 'ప్రాంతీయ కాంగ్రెస్ సంఘాలే పరిస్థితిని బట్టి పరిమిత ధోరణి ఉద్యమాలను నిర్వహించే బాధ్యత స్వీకరించాలి' అని సిఫార్సు చేసింది.

❖ ఈ పరిస్థితుల్లో చిత్తరంజన్ దాస్, మోతీలాల్ నెహ్రూ కొత్త కార్యక్రమాన్ని ప్రతిపాదించారు. లెజిస్లేటివ్ కౌన్సిళ్లను బహిష్కరించడం మాని, వాటిలో ప్రవేశించాలని నిశ్చయించుకున్నారు. దీంతో బ్యూరోక్రాట్లు వేసుకున్న ముసుగు రూపాలను ప్రజలకు చూపించాలనేది వారి ఉద్దేశం.

❖ 1922లో గయ కాంగ్రెస్ సభలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కానీ వల్లభ్‌భాయ్ పటేల్, రాజేంద్రప్రసాద్, రాజాజీ లాంటి వారు దీన్ని వ్యతిరేకించారు. దీనిపై ఓటింగ్ జరపగా అనుకూలంగా 890 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 1748 ఓట్లు వచ్చాయి. దీంతో ఈ తీర్మానం వీగిపోయింది.

❖ కౌన్సిళ్లలో ప్రవేశించాలని వాదించిన వారిని 'మార్పు కోరుకునే వారు' అని, దీన్ని వ్యతిరేకించిన వారిని 'యథాతథ స్థితివాదులు, మార్పు కోరనివారు' అని పేర్కొంటారు.

❖ మార్పు కోరనివారు నిర్మాణాత్మక కార్యక్రమాలను ఆచరణలో పెడుతూ, బహిష్కరణ, సహాయ నిరాకరణలు కొనసాగిస్తూ శాసనోల్లంఘన కోసం సన్నాహాలు చేపట్టాలని వాదించారు. కౌన్సిళ్ల ప్రవేశం వల్ల నిర్మాణాత్మక కార్యక్రమాలు దెబ్బతినడమే కాకుండా, కార్యకర్తలు రాజకీయ ప్రలోభాలకు గురవుతారనేది వారి వాదన.

❖ ఉద్యమాన్ని ఆకస్మికంగా నిలిపివేయడంతో నిరాశలో కూరుకుపోయిన ప్రజలను చైతన్యపరిచేందుకు వ్యవధి అవసరం అని భావించిన మార్పుకోరిన వర్గం ఆ సమయంలో రాజకీయ కార్యక్రమాలను నిర్వహించాలని, దానికి కౌన్సిళ్ల ప్రవేశమే మార్గమని అభిప్రాయపడ్డారు.

❖ చిత్తరంజన్‌దాస్, మోతీలాల్ నెహ్రూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసి, మరికొందరు కాంగ్రెస్ సభ్యులతో కలిసి కాంగ్రెస్ - ఖిలాఫత్ స్వరాజ్ పార్టీని స్థాపించారు. దీన్నే 'స్వరాజ్ పార్టీ'గా పిలుస్తారు.

❖ దీనికి చిత్తరంజన్‌దాస్ అధ్యక్షుడిగా, మోతీలాల్ కార్యదర్శిగా నియమితులయ్యారు.

❖ స్వరాజ్య పార్టీ ప్రతిపాదించిన కౌన్సిళ్లలో ప్రవేశం మినహా ఇతర విషయాలన్నింటినీ కాంగ్రెస్ ఆమోదించింది.

❖ 1923లో ఢిల్లీలో జరిగిన ప్రత్యేక సమావేశంలో కౌన్సిల్ ప్రవేశంలో అభ్యర్థులు పోటీ చేయవచ్చని కాంగ్రెస్ అనుమతి ఇచ్చింది. ఇరుపక్షాల వారు కాంగ్రెస్‌లోనే ఉంటూ ఎవరి నచ్చిన దారిలో వారు తమ కార్యకలాపాలను సాగించారు.

**బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చేపట్టిన సహాయ నిరాకరణోద్యమానికి ప్రజల మద్దతు లభించింది. దేశంలోని పలు ప్రాంతాల ప్రజల సహకారంతో ఉద్ధృతంగా సాగుతున్న ఉద్యమం ఒక్క సంఘటన కారణంగా నిలిచిపోయింది. కొందరు కాంగ్రెస్ నాయకులు ఈ పరిస్థితిని జీర్ణించుకోలేకపోయారు. ప్రజల్లో నెలకొన్న నిరాశ, నిస్పృహలను తొలగించేందుకు కౌన్సిళ్లలో ప్రవేశించి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను అడ్డుకోవాలని భావించారు. దీనికి పలువురు అభ్యంతరం తెలిపినా వెనకడుగు వేయలేదు. స్వరాజ్ పార్టీ స్థాపించి ఎన్నికల్లో విజయం సాధించారు. శాసనసభల్లో బ్రిటిష్ పనితీరును ఎండగట్టారు. ప్రజల్లో చైతన్యాన్ని కలిగించారు.**

# కౌన్సిళ్లలో అడుగుపెట్టి.. ప్రభుత్వ తీరును ఎండగట్టి..

ఏపీపీఎస్సీ, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

భారతదేశ చరిత్ర

## పార్టీ కార్యకలాపాలు

స్వరాజ్ పార్టీ నాయకులు కౌన్సిళ్లలో ప్రవేశించి స్వపరిపాలన కావాలనే జాతి ఆకాంక్షను వ్యక్తం చేయాలని, ప్రభుత్వం తిరస్కరిస్తే ప్రభుత్వ కార్యకలాపాలను అడ్డుకోవాలని భావించారు. దీనికి ఎన్నికలను సాధనంగా వాడుకోవాలనుకున్నారు.

▮ సహాయ నిరాకరణోద్యమం అర్ధాంతరంగా ఆగిపోవడంతో నిరాశలో కూరుకుపోయిన ప్రజల్లో ఎన్నికల ద్వారా ఉత్తేజం నింపాలనుకున్నారు.

▮ కాంగ్రెస్‌లో అంతర్భాగంగా ఉంటూనే స్వరాజ్ పార్టీ శాసనసభలో తన కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఒక సంయుక్త ప్రకటన వెలువరించింది. దీనిపై గాంధీ కూడా సంతకం చేశారు. దీంతో కాంగ్రెస్ - స్వరాజ్ పార్టీ మధ్య విభేదాలు సమసిపోయాయి.

▮ 1923 నవంబరులో జరిగిన ఎన్నికల్లో స్వరాజ్ పార్టీ చెప్పుకోదగ్గ విజయాలు సాధించింది. కేంద్ర శాసనసభలో 101 సీట్లకుగానూ 42 స్థానాలు పొందింది. మధ్య పరగణాల్లో స్పష్టమైన మెజారిటీని సాధించింది. బెంగాల్‌లో మిగతా పార్టీలకంటే ఎక్కువ సీట్లు సంపాదించుకుంది. ఉత్తర్‌ప్రదేశ్, బొంబాయిల్లోనూ మంచి విజయాలే సాధించింది.

## విజయాలు

కేంద్ర శాసనసభలో స్వరాజ్యపక్షీయులు జిన్నా లాంటి స్వతంత్ర సభ్యులు, ఉదారవాదులతో కలిసి సంఘటిత పక్షాన్ని ఏర్పర్చగలిగారు.


◆ కేంద్ర, రాష్ట్ర సభల్లో గవర్నర్ పదేపదే జోక్యం చేసుకుంటున్న తీరును, సంస్కరణల్లో బ్రిటిషర్ల కపట ధోరణిని బయటపెట్టడంలో స్వరాజ్ పార్టీ సఫలీకృతమైంది.

◆ భారత ప్రభుత్వ చట్టం 1919 శాసనసభలకు నిజమైన అధికారాన్ని కట్టబెట్టలేదు. ఈ విధానాన్ని, చట్టం పనితీరును స్వరాజ్ పక్ష నేతలు శాసనసభలో ఎండగట్టారు.

◆ స్వయంపాలన దిశగా చేపట్టాల్సిన సంస్కరణలు, అణచివేత చట్టాలను ఉపసంహరించడం, రాజకీయ ఖైదీలను విడుదల చేసి, పౌర హక్కులను గౌరవించాల్సిన అవసరం, దేశీయ పరిశ్రమలను అభివృద్ధి చేయడంపై వీరు సభల్లో ప్రసంగించారు. వీరి ప్రసంగాలను పత్రికలు సంపూర్ణంగా ప్రచురించాయి.

◆ 1923-24లో మున్సిపాలిటీలు, ఇతర స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయాలు సాధించారు.

◆ చిత్తరంజన్ దాస్ కలకత్తా నగరానికి మేయర్ అయ్యారు. పాట్నాలో రాజేంద్రప్రసాద్, అలహాబాద్‌లో జవహర్‌లాల్ నెహ్రూ, బొంబాయి కార్పొరేషన్‌కు విఠల్‌భాయ్ పటేల్, అహ్మదాబాద్ మున్సిపాలిటీకి వల్లభ్‌భాయ్ పటేల్ అధ్యక్షులయ్యారు.



◆ కౌన్సిళ్లలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పారు. ప్రభుత్వ పరాజయాలను స్వాగతించారు. ఈ విజయాలతో నిరాకరణోద్యమ ముగింపుతో ప్రజల్లో ఆవరించిన నిరాశను చెరిపేసి, మునుపటి ఉత్తేజాన్ని కలిగించారు.

◆ 1928లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాభద్రత బిల్లును అడ్డుకున్నారు.

◆ దేశంలో సోషలిస్ట్, కమ్యూనిస్ట్ భావాల ప్రచారం ఎక్కువ కావడంతో ప్రభుత్వం ఆందోళన చెందింది. అంతర్జాతీయ కమ్యూనిస్ట్ సంస్థ తరపున దేశంలోకి ప్రచారం కోసం వచ్చే విదేశీయులను వెనక్కి పంపడానికి చట్టపరమైన అధికారాన్ని కైవసం చేసుకునేందుకు ప్రభుత్వం ప్రజాభద్రత బిల్లును రూపొందించింది.

◆ ఈ బిల్లును జాతీయవాది అయిన ప్రతి రాజకీయ పార్టీ వ్యతిరేకించింది.

◆ 'బోల్షివిజం లేదా కమ్యూనిజం నుంచి భారతదేశానికి ఎలాంటి ప్రమాదం లేదు. పెట్టుబడిదారులు, దోపిడీదారులవల్ల ఏర్పడిన ప్రమాద పరిస్థితుల వల్లే భారతదేశం కూరుకుపోయింది' అని లాలా లజపతిరాయ్ వ్యాఖ్యానించారు.

◆ 'ప్రజాభద్రత బిల్లు భారత జాతీయవాదంపై, భారత జాతీయ కాంగ్రెస్‌పై బ్రిటిష్ వారి ప్రత్యక్ష దాడి' అని మోతీలాల్ నెహ్రూ వ్యాఖ్యానించారు.

◆ భారతదేశంలోని పెట్టుబడిదారుల ప్రతినిధులైన పురుషోత్తమ్‌దాస్, ఠాకూర్ దాస్, ఘనశ్యామ్ దాస్ బిర్లాలు సైతం ఈ బిల్లును వ్యతిరేకించారు.


◆ అనేక పరిమితులున్నప్పటికీ విద్య, వైద్యం, ప్రజారోగ్యం, ఖాదీ, అస్పృశ్యత నివారణ రంగాల్లో స్థానిక సంస్థలు గణనీయమైన కృషి చేశాయి.

▼ స్వరాజ్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలన్నీ మార్పుకోరేవారివి కాగా, మార్పుకోరని వారు 1923-29 కాలాన్ని నిర్మాణాత్మక కార్యక్రమాలకు ఉపయోగించారు. ఖాదీ ఉద్యమంపై విస్తృతంగా ప్రచారం చేశారు. పట్టణాలు, నగరాల్లో నివసించే కార్యకర్తలు ఈ కాలంలో పల్లెసీమల్లోని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.

▼ ఆదివాసీలు, నిమ్నకులాల వారిని విద్యావంతులుగా చేయడానికి కృషి చేశారు. ఈ విషయంలో గుజరాత్ బార్డోలీ తాలూకాలో చిమన్ మోహతా, జగత్‌రామ్‌దావే, చిమన్ లాల్ భట్ ఆదివాసీ కాలిపరజ్ సమాజంలో చేసిన విద్యాబోధన కార్యక్రమం, ఖేడా జిల్లాలో బరెయా తెగ సేవలో రవిశంకర్ మహరాజ్ చేసిన సేవలు ప్రత్యేకంగా ప్రస్తావించదగినవి.

## పార్టీ విచ్ఛిన్నం

1925 నుంచి స్వరాజ్ పార్టీలో సంక్షోభ పరిస్థితులు తలెత్తాయి.



● 1925 జూన్ 16న చిత్తరంజన్ దాస్ మరణించడంతో పార్టీ బలహీనపడింది.

● కొంతకాలానికి మతపరమైన ఆలోచనలతో పార్టీలో విభేదాలు చోటుచేసుకున్నాయి.

● ప్రభుత్వాధికారుల ప్రోద్బలంతో మతోన్మాదులు చెలరేగారు. స్వరాజ్య పార్టీకి సహకరించిన స్వతంత్ర సభ్యులు, ఇతరులు క్రమంగా ప్రభుత్వపరంగా లభించే పదవులు, గౌరవాలు, ప్రలోభాలకు తలొగ్గారు.

● స్వరాజ్ పార్టీలోని మితవాదుల నుంచి తీవ్రవాద భావజాలకులను, హిందువుల నుంచి ముస్లింలను వేరుచేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించింది.

● లాలా లజపతిరాయ్, మదన్‌మోహన్ మాలవీయలు మతపరమైన విభేదాలతో పార్టీ నుంచి నిష్క్రమించారు.



● దీంతో 1926లో జరిగిన ఎన్నికల్లో ఈ పార్టీ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. కేంద్రసభలో 40, మద్రాసులో సగం స్థానాలు గెలిచింది. ఉత్తర్‌ప్రదేశ్, మధ్యపరగణాలు, పంజాబ్‌ల్లో పూర్తిగా దెబ్బతింది. 1923లో మాదిరి సంకీర్ణ కూటమిని ఏర్పర్చలేకపోయింది.

● 1929లో లాహోర్ సమావేశంలో సంపూర్ణ స్వరాజ్య తీర్మానాన్ని ఆమోదించగా, స్వరాజ్ పార్టీ నాయకులు శాసనసభలను బహిష్కరించి కాంగ్రెస్‌లో విలీనమయ్యారు.



రచయిత
డాక్టర్ వి. రాజ్‌మహ్మద్
అసిస్టెంట్ ప్రొఫెసర్

## 506 Word of the Day

### *Gallant*

***Telugu meaning:*** సాహసోపేతమైన, ఘనమైన

***English meaning:*** The word gallant (గ్యాలెంట్) is an adjective that describes someone who is brave, heroic, or chivalrous, often showing great respect or courtesy.

***Synonyms:*** Brave, Heroic

***Antonyms:*** Cowardly, Fearful

***Usage:*** 1. The gallant firefighter risked his life to rescue the trapped family from the burning building.

2. He offered his seat to the elderly woman, proving himself to be a gallant gentleman.

## నోటిఫికేషన్స్

### పీహెచ్‌డీ ప్రోగ్రాం

కర్నూలులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ (ఐఐఐటీడీఎం) జనవరి 2025లో ప్రారంభం కానున్న పీహెచ్‌డీ ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. దరఖాస్తు రుసుము రూ.500. అర్హులైన అభ్యర్థులు 2024, డిసెంబరు 22లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

### వర్క్‌మెన్ పోస్టులు

కొచ్చిలోని కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ ఒప్పంద ప్రాతిపదికన 224 వర్క్‌మెన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. దరఖాస్తు ఫీజు రూ.600. ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ 30 డిసెంబరు 2024.

### యంగ్ ప్రొఫెషనల్ పోస్టులు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రిసెర్చ్ ఒప్పంద ప్రాతిపదికన యంగ్ ప్రొఫెషనల్ పోస్టుల భర్తీకి 3 జనవరి 2025న ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

### ఎలక్ట్రీషియన్ పోస్టులు

తమిళనాడులోని నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌ఎల్‌సీ) ఎలక్ట్రీషియన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అర్హులైన అభ్యర్థులు 2024, డిసెంబరు 30లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

### దరఖాస్తు చేశారా..?

కింది ఉద్యోగాలకు నేడే (డిసెంబరు 21) చివరి తేదీ

హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్)లో మెడికల్ ఆఫీసర్ పోస్టులు. ఎంబీబీఎస్, ఎంఎస్, డీఎన్‌డీ, పీజీ డిప్లొమా ఉత్తీర్ణతతో ఉద్యోగానుభవం ఉండాలి.

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.




పేదరికం ఒక ఆర్థిక సమస్య. ఇది అన్ని అభివృద్ధి చెందిన, చెందుతున్న, చెందని దేశాల్లో ఉంటుంది. భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, జనాభా పెరుగుదల పేదరికానికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి.

☛ ఈ వీడియోలో అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల్లో పేదరికం ఏ విధంగా ఉంటుంది, పేదరికాన్ని ఎలా కొలుస్తారు, కొలవడానికి ఉపయోగించే సాధనాలు ఏవి అనే అంశాలను విశ్లేషణాత్మకంగా వివరించారు.

ఈ వీడియోను ఈనాడు ఈప్రతిభ యూట్యూబ్ ఛానల్‌లో వీక్షించండి.. మరిన్ని వీడియోలు 'Target APPSC' కోర్సులో అందుబాటులో ఉన్నాయి.

## కరెంట్ అఫైర్స్



భారత క్రికెటర్, ఆఫ్‌స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ (38) అంతర్జాతీయ క్రికెట్ (అన్ని ఫార్మాట్లు) నుంచి రిటైరవుతున్నట్లు 2024, డిసెంబరు 18న ప్రకటించాడు. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్, ఆసీస్ మధ్య అడిలైడ్‌లో జరిగిన రెండో టెస్టు (గులాబీ బంతి) అశ్విన్ కెరీర్‌లో చివరి అంతర్జాతీయ మ్యాచ్.

● 2010 జూన్ 5న శ్రీలంకతో వన్డేలో అరంగేట్రం చేసిన అశ్విన్ సుమారు 14 ఏళ్ల ఆరునెలల పాటు అంతర్జాతీయ క్రికెట్లో కొనసాగాడు.

● 106 టెస్టుల్లో అశ్విన్ పడగొట్టిన వికెట్లు 537. అత్యధిక వికెట్లు సాధించిన భారత బౌలర్ల జాబితాలో కుంబ్లే (619) తర్వాత అతడు రెండో స్థానంలో ఉన్నాడు.



ప్రముఖ రచయిత, అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జాతీయాధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణను కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించింది. ఆయన రాసిన దీపిక అభ్యుదయ వ్యాస సంపుటికిగానూ 2025 మార్చి 8న ఆయనకు ఈ పురస్కారం అందజేయనున్నారు.

● హిందీ రచయిత్రి గగన్ గిల్, ఆంగ్ల రచయిత్రి ఈస్టరిన్ కిరె సహా 21 మందికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలు లభించనున్నాయి. 2024, డిసెంబరు 18న సమావేశమైన సాహిత్య అకాడమీ కార్యనిర్వాహక మండలి వీరి పేర్లను ఖరారు చేసింది.

కేంద్ర రక్షణ శాఖ సహాయమంత్రి సంజయ్ సేఠ్ 2024, డిసెంబరు 18న 'ఐఎన్ఎస్ నిర్దేశక్' నౌకను జాతికి అంకితం చేశారు. విశాఖపట్నం నేవల్ డాక్‌యార్డులో ఈ కార్యక్రమం జరిగింది. సాగర జలాల సరిహద్దులు, రంగులతో కూడిన పటాలను రూపొందించడం, నావిగేషన్ విధానంలో సముద్ర స్వరూప చిత్రపటాలు నిరంతరం నౌకాదళానికి అందజేసేలా దీన్ని నిర్మించారు.

మరిన్ని కరెంట్ అఫైర్స్ కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

## *Profit & Loss*

# *SSC Exams*

### *Quantitative Aptitude*

**1.** In a market, the price of medium quality mangoes is half that of good quality mangoes. A shopkeeper buys 70 kg good quality mangoes and 50 kg medium quality mangoes from the market and then sells them at a common price which is 15% more than the price at which he bought the good quality ones. His overall profit is:
A) 38.67% B) 45.26%
C) 64.65% D) 75.75%

**2.** The cost price of 23 articles is equal to the selling price of 17 articles, profit percentage is?
A) 27.86% B) 29.75%
C) 31.75% D) 35.29%

**3.** A dealer professes to sell his goods at cost price and uses a 779 gm weight instead of a kg. What is his percentage of gain?
A) 28.36% B) 31.75%
C) 25.65% D) 39.69%

**4.** A shopkeeper sells two items at the same price. If he sells one of them at a profit of 28% and the other at a loss of 28%, find the percentage profit/loss.
A) 6.54% Profit B) 5.75% Loss
C) 6.96% Profit D) 7.84% Loss

**5.** Some articles were bought at 13 articles for Rs.9 and sold at 9 articles for Rs.13. Gain percent is :
A) 104.64% B) 164.75%
C) 125.75% D) 108.64%

**6.** A trader mixes 25 kg of rice at Rs.40 per kg with 30 kg of rice of other varieties at Rs.35 per kg and sells the mixture at Rs.39 per kg. His profit percent is:
A) 2.95% B) 4.63%
C) 3.75% D) 6.4%

**7.** By selling an article at Rs.1775, a shopkeeper makes a profit of 25%.At what price should he sell (in Rs.) the article so as to make a loss of 13%?
A) 1278.4 B) 1675.4
C) 1875.5 D) 1235.4

**8.** 80 oranges are bought at the rate of Rs.240 and sold at the rate of Rs.66 per dozen. The percentage of profit or loss is:
A) 85.50% B) 95.60%
C) 89.60% D) 83.33%

**9.** If the ratio of the cost price and the selling price of an article be 5 : 9, then the percentage of profit is:
A) 85.5% B) 60%
C) 75.5% D) 80%

**10.** A vendor bought toffees at 21for a rupee. How many for a rupee must he sell to gain 40%?
A) 15 B) 20 C) 25 D) 27

### *SSC CGL 2024 Questions*

**11.** A grocer professes to sell rice at the cost price, but uses a fake weight of 870 g for 1 kg. Find his profit percentage (correct to two decimal places).
A) 11.11% B) 14.94%
C) 15.11% D) 18.21%

**12.** An article is marked at Rs.550. If it is sold at a discount of 40%, then the selling price becomes 10% more than its cost price. What is the cost price (in Rs.)?
A) 330 B) 220 C) 300 D) 200

**13.** Madhav purchased an item for Rs.42,000 and sold it at a loss of 20%. With that amount, he purchased another item and sold it at a gain of 30%. What is the overall gain (in Rs.)?
A) 6720 B) 4200
C) 2520 D) 1680

**14.** The marked price of an article is 26% more than its cost price. If a discount of 32% is given, what will be the loss percentage?
A) 12.26% B) 15.25%
C) 18.64% D) 14.32%

**15.** A dishonest shopkeeper claims to sell salt at a rate of Rs.25/kg. The cost price of the salt is Rs.25/kg. Not satisfied with this, he tries to make profit by removing 200 gm from each kg. What is the shopkeeper's gain percentage?
A) 20% B) 25%
C) 30% D) 15%

**16.** In a clearance sale, a sari whose marked price was Rs.10,490 is now sold for Rs.9,441. What is the discount percentage on the sari?
A) 12% B) 10%
C) 18% D) 15%

**17.** Find the gain percentage, given that Priya sold her scooter for Rs.42564 gaining 1/6th of the selling price.
A) 15% B) 20%
C) 30% D) 40%

*Scan the QR code for Key*

*These model questions were prepared by subject experts of QnA Academy, Hyderabad*

(c) eenadu

జేఈఈ మెయిన్-2025
మోడల్ పేపర్లు
పూర్తి సొల్యూషన్లతో...

**ప్రిపరేషన్ టెక్నిక్**

మ్యాథ్స్, ఫిజిక్స్ తదితర సబ్జెక్టుల నుంచి వచ్చే సంఖ్యల సంబంధిత, జవాబులను రాబట్టే తరహా, విశ్లేషణాత్మక, వివరణాత్మక ప్రశ్నలను రెగ్యులర్‌గా ప్రాక్టీస్ చేస్తూ ఉండాలి. దానివల్ల వేగంతోపాటు పట్టూ పెరుగుతుంది.

## కరెంట్ అఫైర్స్

### మాదిరి ప్రశ్నలు



■ ప్రతిష్ఠాత్మక మహాత్మాగాంధీ లీడర్‌షిప్ అవార్డ్-2024 ను గెలుపొందిన భారతీయ నటుడు ఎవరు? (ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలోని అష్మోలియన్ మ్యూజియంలో ఈయనకు ఈ పురస్కారం ప్రదానం చేశారు. 'కామన్వెల్త్ ఇయర్ ఆఫ్ యూత్ ఛాంపియన్'గా గుర్తింపు పొందిన ఈయన మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో చేసిన కృషికి ఈ పురస్కారం లభించింది.) **జ:** దారాసింగ్ ఖురానా

■ దేశంలోనే తొలిసారిగా తయారుచేయనున్న బుల్లెట్ రైళ్ల కాంట్రాక్ట్‌ను ఏ సంస్థ పొందింది? (రెండు బుల్లెట్ రైళ్ల తయారీ కోసం ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్) నుంచి ప్రభుత్వ యాజమాన్యంలోని ఈ సంస్థ రూ.866.87 కోట్ల విలువైన కాంట్రాక్ట్‌ను పొందింది. బెంగళూరులోని ఈ సంస్థ కార్యాలయంలో రూపొందించే ఈ బుల్లెట్ రైళ్లు 2026 చివరి నాటికి అందుబాటులోకి రానున్నాయి.) **జ:** బీఈఎంఎల్ (భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్)

■ భారత నావికా దళం ప్రారంభించిన మొదటి బహుళ ప్రయోజన నౌక (ఎంపీవీ- మల్టీ పర్పస్ వెహికల్) ఏది? (2024, అక్టోబరు 14న చెన్నైలోని ఎల్ అండ్ టీ షిప్‌యార్డ్‌లో దీన్ని ప్రారంభించారు. 2022, మార్చి 25న రక్షణ మంత్రిత్వ శాఖ ఎల్ అండ్ టీ షిప్‌యార్డ్ మధ్య కుదిరిన రెండు ఎంపీవీల నిర్మాణ ఒప్పందంలో భాగంగా తొలిసారిగా దీన్ని నిర్మించారు.) **జ:** 'సమర్థక్'

మరింత సమాచారం

# పదార్థాల ధర్మాల్లో గుణాత్మక మార్పులు!

వేసవిలో గది ఉష్ణోగ్రత వద్ద పాలు ఉంచితే కాసేపటికే విరిగిపోతాయి. ఇనుమును తేమ వాతావరణంలో పెడితే తుప్పు పడుతుంది. ద్రాక్షను నిల్వ చేస్తే పులిసిపోతుంది. ఆహారం వండినప్పుడు దృఢమైన ధాన్యం మెత్తగా అయిపోతుంది. గాలి పీల్చుకున్నప్పుడు ఆక్సిజన్, ఆహారంలోని గ్లూకోజ్‌తో కలిసి శక్తిగా విడుదలవుతుంది. పొట్టలో చేరిన ఆహారం సంక్లిష్ట స్థితి నుంచి సరళ పదార్థంగా రూపాంతరం చెంది జీర్ణమైపోతుంది. ఈ విధంగా ప్రతి సందర్భంలోనూ, ప్రతి చర్యలోనూ ప్రాథమిక పదార్థ రూపం, స్వభావం ఎంతో కొంత మారుతూ కొత్త పదార్థం ఏర్పడుతూ ఉంటుంది. పదార్థ రసాయన స్వభావంలో జరిగే ఈ పరిణామాలనే రసాయన చర్యలు అంటారు. అవి ఎలా జరుగుతాయి, ఎలాంటి మార్పులు సంభవిస్తాయో పోటీ పరీక్షార్థులకు శాస్త్రీయ అవగాహన ఉండాలి. నిత్యం కనిపించే, అనుభవంలోకి వచ్చే రసాయన చర్యలు, అందులోని రకాలు, వాటి సమీకరణాలు, విస్తృత ఉపయోగాలను అర్థం చేసుకోవాలి.





**జనరల్ స్టడీస్**
**రసాయన శాస్త్రం**

### రసాయనిక చర్యలు - సమీకరణాలు

**రసాయన చర్య:** ఒక మూలకం మరొక సమ్మేళనంతో చర్య జరిపినప్పుడు కొత్త పదార్థాలు ఏర్పడే ప్రక్రియనే 'రసాయన చర్య' అంటారు.

ఉదా: కార్బన్ + ఆక్సీజన్ → కార్బన్‌డయాక్సైడ్

**రసాయన చర్య జరిగినప్పుడు ఏర్పడే మార్పులు:**
1) తొలిపదార్థాలు వాటి గుణాత్మక ధర్మాలను కోల్పోతాయి. రంగు, స్థితిలో మార్పు చెందిన క్రియాజన్యాలు ఏర్పడతాయి. 2) రసాయన చర్యలు ఉష్ణమోచక లేదా ఉష్ణగ్రాహక చర్యలు కావచ్చు. అంటే ఉష్ణం గ్రహించడం లేదా విడుదల కావడం జరుగుతుంది. 3) కరగని అవక్షేపాన్ని ఏర్పరుస్తూ చర్య జరగవచ్చు. 4) రసాయన మార్పులో కొన్ని సందర్భాల్లో వాయువు విడుదల కావచ్చు.

**రసాయన సమీకరణాలు:** ఒక రసాయన చర్యను సంకేతాల రూపంలో తెలపడాన్నే 'రసాయన సమీకరణం' అంటారు.

ఉదా: $C + O_2 \rightarrow CO_2$

❉ ఒక రసాయన చర్యలో ఏ పదార్థాలు మార్పునకు గురవుతాయో వాటిని 'క్రియాజనకాలు', కొత్తగా ఏర్పడిన పదార్థాలను 'క్రియాజన్యాలు' అని అంటారు.

**రసాయన సమీకరణాన్ని తుల్యం చేయడం:** ద్రవ్య నిత్యత్వ నియమం ప్రకారం ఒక రసాయన చర్యలో పాల్గొనే పదార్థాల మొత్తం ద్రవ్యరాశి చర్యకు ముందు, తర్వాత సమానంగా ఉండాలి. ❉ రసాయనిక చర్య జరగక ముందు, చర్య జరిగిన తర్వాత మూలక పరమాణువుల సంఖ్య సమానంగా ఉండాలి. ❉ ఒక రసాయనిక చర్యలో పరమాణువుల సృష్టి జరగదు లేదా నాశనం కాదు. ❉ ఏ రసాయన సమీకరణంలో క్రియాజనకాల వైపు ఉండే మూలక పరమాణువుల సంఖ్య, క్రియాజన్యాల వైపు ఉండే మూలక పరమాణువుల సంఖ్యకు సమానంగా ఉంటుందో అలాంటి రసాయన సమీకరణాన్ని 'తుల్య రసాయన సమీకరణం' అంటారు.

ఉదా: $C_3H_8 + 5\,O_2 \rightarrow 3\,CO_2 + 4\,H_2O$

**రసాయన సమీకరణం తెలియజేసే అంశాలు:**
1) రసాయన సమీకరణం క్రియాజనకాలు, క్రియాజన్యాలకు చెందిన గుర్తులు, ఫార్ములాలకు సంబంధించిన సమాచారాన్ని తెలియజేస్తుంది. 2) ఏయే మూలకాలకు చెందిన పరమాణువులు చర్యలో పాల్గొన్నాయో, ఏయే మూలకాలకు చెందిన క్రియాజన్యాలు ఏర్పడ్డాయో వివరిస్తుంది. 3) క్రియాజనకాలు, క్రియాజన్యాలకు సంబంధించిన సాపేక్ష ద్రవ్యరాశుల గురించి తెలియ జేస్తుంది. 4) ఒకవేళ సమీకరణంలో క్రియాజన్యాలు, క్రియాజనకాల ద్రవ్యరాశులను గ్రాములో వ్యక్తపరిస్తే అది వాటి మోలార్ నిష్పత్తులను తెలియజేస్తుంది. 5) మోలార్ ద్రవ్యరాశి, అవగాడ్రో సంఖ్యను ఉపయోగించి సమీకరణంలోని వివిధ పదార్థాల అణువులు, పరమాణువుల సంఖ్యను లెక్కించవచ్చు. 6) ఒక రసాయన సమీకరణం నుంచి పలు సంబంధాలను గురించి తెలుసుకోవచ్చు. అవి ఎ) ద్రవ్యరాశి-ద్రవ్యరాశి మధ్య సంబంధం బి) ఘనపరిమాణం-ఘనపరిమాణం మధ్య సంబంధం సి) ద్రవ్యరాశి-ఘనపరిమాణం మధ్య సంబంధం డి) ద్రవ్యరాశి- ఘనపరిమాణం, అణువుల సంఖ్య మధ్య సంబంధం.

**రసాయన చర్యలు - రకాలు:**
ఇవి నాలుగు రకాలుగా ఉన్నాయి.

**1) రసాయన సంయోగం:** ఒక రసాయన చర్యలో రెండు లేదా అంతకంటే ఎక్కువ క్రియాజనకాలు చర్య జరిపి ఒకే ఒక క్రియాజన్యాన్ని ఏర్పరిచే ప్రక్రియను 'రసాయన సంయోగం' అంటారు.
ఉదా: బొగ్గును మండిస్తే అది గాలిలోని ఆక్సీజన్‌తో చర్య జరిపి కార్బన్‌డైఆక్సైడ్‌ను ఏర్పరుస్తుంది.
$C + O_2 \rightarrow CO_2$
❉ పొడిసున్నానికి నీటిని కలిపి తడిసున్నాన్ని తయారుచేయడం. $CaO + H_2O \rightarrow Ca(OH)_2$

**2) రసాయన వియోగం:** ఒక రసాయనిక చర్యలో ఒకే ఒక క్రియాజనకం రెండు లేదా అంతకంటే ఎక్కువ క్రియాజన్యాలుగా విడిపోయే ప్రక్రియను రసాయన వియోగం అంటారు.
ఉదా: $CaCO_3 \rightarrow CaO + CO_2$

**3) రసాయన స్థానభ్రంశం:** ఒక రసాయనిక చర్యలో ఒక మూలకం మరొక సమ్మేళనంలోని మూలకాన్ని స్థానభ్రంశం చెందించే ప్రక్రియను రసాయన స్థానభ్రంశం అంటారు.
ఉదా: $Zn + 2\,HCl \rightarrow ZnCl_2 + H_2$

**4) రసాయన ద్వంద్వ వియోగం:** ఒక రసాయనిక చర్యలో రెండు క్రియాజనకాల ధన, రుణ ప్రాతిపదికలు మార్పు చెందే ప్రక్రియను 'ద్వంద్వ వియోగం' అంటారు.
ఉదా: $NaOH + HCl \rightarrow NaCl + H_2O$

**ఆక్సీకరణ చర్య:** ఒక రసాయనిక చర్యకు ఆక్సీజన్‌ను కలపడం లేదా హైడ్రోజన్‌ను తొలగించడాన్ని ఆక్సీకరణ చర్య అంటారు.
ఉదా: ❉ ఇనుము తుప్పుపట్టడం.
❉ కాపర్ వాతావరణంలో ఆక్సిజన్‌తో చర్య జరిపి కాపర్‌ఆక్సైడ్‌ను ఏర్పరచడం.
❉ అప్పుడే కోసిన ఆపిల్ పండు నిదానంగా గోధుమ రంగులోకి మారడం. ఈ గోధుమ రంగు పూతను నివారించడానికి నిమ్మరసం లేదా ఉప్పు నీరు ఉపయోగించవచ్చు. ❉ టపాసులు పేలి కాంతివంతంగా వెలగడం.
❉ మెగ్నీషియం రిబ్బన్ గాలిలోని ఆక్సిజన్ సమక్షంలో మండి మిరుమిట్లు గొలిపే కాంతినిచ్చి తెల్లని బూడిదగా మారడం. ❉ నూనెలు లేదా కొవ్వు పదార్థాలు ఎక్కువ కాలం నిల్వ ఉంచితే ఆక్సీకరణం చెంది వాటి రుచి, వాసన మారిపోవడం. ❉ ఆహార పదార్థాలు ఎక్కువ కాలం నిల్వ ఉంచడం ద్వారా ఆక్సీకరణం చెంది ముక్కిపోవడం. ❉ ఆహారం పాడవకుండా ఎక్కువ కాలం నిల్వ ఉండాలంటే దానికి విటమిన్ ఇ, సి లాంటివి కలపాలి. ❉ నూనెలు, కొవ్వులు నిల్వ ఉంచేందుకు, ఆక్సీకరణాన్ని నివారించేందుకు యాంటీఆక్సిడెంట్లు కలపాలి. ❉ సాధారణంగా చిప్స్ తయారీదారులు చిప్స్ ఎక్కువ కాలం నిల్వ ఉంచడానికి పాకెట్ లోపల నైట్రోజన్ వాయువును నింపి తద్వారా ఆక్సీకరణాన్ని నివారిస్తారు. ❉ లోహాలు తుప్పు పట్టకుండా వాటికి ఎలక్ట్రోప్లేటింగ్ లేదా గాల్వనైజేషన్ పద్ధతిలో పూత పూసి ఆక్సీకరణాన్ని నివారిస్తారు.



రచయిత: చంటి రాజుపాలెం



# TENTH Physical Sciences

## Highly resistant and melting!

### Electricity — 2 Marks

**1) Pose any two questions to understand the concept of Ohm's Law.**
A: i) What is Ohm's Law?
ii) What is the formula for Ohm's Law?

**2) Pose any two questions to understand the concept of resistance.**
A: i) What is resistance?
ii) What is the SI unit of resistance?

**3) Pose any two questions to understand the electric power.**
A: i) What is electric power?
ii) What is the formula of electric power?

**4) Why is the Tungsten used almost exclusively for filament of electric lamps?**
A: Tungsten has a high resistivity and high melting point. So, it used as filament in electric lamps.

**5) Why is the series arrangement not used for domestic circucuits?**
A: In case of series arrangement, if one component fails the circuit is broken and none of the components works. So, the series arrangement is not used for domestic circuits.

**6) How does the resistance of a wire vary with its area of close section?**
A: Electrons move more freely through a thick wire than through a thin wire. The resistance of conductor is directly proportional to its length and inversely proportional to the area of cross-section.

**Some more Imp questions (2 Marks)** — for answers

1) Why are Copper and Aluminium wires usually employed for electricity transmission?
2) What happens to the resistivity of a conductor if its length is doubled?
3) What happens to the resistance of a conductor if its length is double and area of cross section is halved?

**- D.V.Subbanaidu**

SUBSCRIBE CHANNEL


# మానవతావాదంతో శారీరక.. మానసిక దృఢత్వం!

**డీఎస్సీ-2024 ప్రపంచ చరిత్ర**

ప్రపంచ రాజకీయాలను మార్చిన పరిణామాల్లో 19వ శతాబ్దంలో ఐరోపాలో పుట్టిన సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమాన్ని ప్రధానంగా పేర్కొనాలి. మూస ధోరణిలో సాగిపోతున్న ప్రజల్లో విప్లవాత్మక ఆలోచనలను రేకెత్తించి, సమాజాన్ని ఆధునిక, విజ్ఞానదాయక ప్రపంచంలోకి పయనింపజేసింది. పిడివాదాన్ని, నిరంకుశత్వాన్ని ప్రశ్నించి, మానవతా వాదాన్ని విస్తరింపజేసింది. విమర్శ, సృజనతో కూడిన స్వేచ్ఛ, భావావేశాలకు, నూతన రాజకీయ సంస్కృతికి, ఆదర్శ రాజ్యం భావనకు బాటలు వేసింది. నిర్మాణం, వాస్తు, శిల్ప కళల ప్రాచుర్యంతో మేటి కళాఖండాలు రూపుదిద్దుకున్నాయి. పరిశోధనలు మానవ శరీరం నుంచి ఖగోళం వరకు విస్తరించాయి. ఈ పరిణామ క్రమంపై పోటీ పరీక్షార్థులకు స్థూల అవగాహన ఉండాలి. కొత్త ఆవిష్కరణలు, ప్రయత్నాలకు బాటలు వేసిన చారిత్రక ఘటనలు, మత సంస్కరణలు, నాటి ప్రసిద్ధ తత్వవేత్తలు, శాస్త్రవేత్తలు, కళాకారులు, చరిత్రకారులు, సంస్కరణవాదులు, వెలువడిన విశిష్ట గ్రంథాలు, ఆనాటి సమాజ, రాజకీయ, మత పరిస్థితులపై చేసిన వ్యాఖ్యానాల గురించి సమగ్రంగా తెలుసుకోవాలి.

కాన్‌స్టాంటినోపుల్ ఆక్రమణ (వర్ణచిత్రం)





ప్లాటో | మాకియవెల్లి | పెట్రార్క్

## ఆధునిక యుగారంభం

1. రినైజాన్స్ అంటే ఏమిటి?
   1) పునరుద్ధరణ 2) పునర్జన్మ
   3) మళ్లీ జన్మించడం 4) పైవన్నీ
2. ఏ సంస్కృతిని వెలుగులోకి తేవడం సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమం?
   1) గ్రీకు 2) రోమన్ 3) పారశీక 4) 1, 2
3. ఐరోపాలో సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమానికి మొదటి కేంద్రం?
   1) ఫ్లారెన్స్ 2) వెనిస్ 3) రోమ్ 4) జీనోవా/జినోవా
4. కింది వాటిలో సరైన వాక్యాలు?
   ఎ) విశ్వవిద్యాలయాలు మొదట ఆవిర్భవించిన ప్రాంతం ఇటలీ.
   బి) 11వ శతాబ్దం నుంచి పాడువ, బోలాగ్నో విశ్వవిద్యాలయాలు న్యాయశాస్త్ర అధ్యయన కేంద్రాలుగా ఉన్నాయి.
   సి) ఈ విశ్వవిద్యాలయాల్లో మానవతా వాదాన్ని బోధించారు (ఇటలీలో).
   డి) సంగీతం, వ్యాయామం బోధించారు.
   1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
   3) ఎ, బి, సి 4) ఎ, సి, డి
5. వ్యక్తిని ఏ విధంగా తయారు చేయడమే మానవతా వాదం?
   1) మానసికంగా దృఢంగా చేయడం
   2) శారీరకంగా దృఢంగా చేయడం
   3) 1, 2
   4) సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి
6. 15వ శతాబ్దం ప్రారంభంలో మానవతావాదం అనే పదాన్ని వేటికి వర్తింపజేశారు?
   1) వ్యాకరణం 2) అలంకార శాస్త్రం
   3) పద్యభాగం, చరిత్ర, తత్వం 4) పైవన్నీ
7. మానవతావాదం అనే పదం మానవ శాస్త్రం నుంచి వచ్చింది - మానవ శాస్త్రం ఏ భాషాపదం?
   1) గ్రీకు 2) లాటిన్ 3) రోమన్ 4) ఫ్రెంచ్
8. ప్రముఖ న్యాయవాది, కథకుడు సిసిరో ఏ ప్రాంతవాసి?
   1) రోమన్ 2) జర్మన్ 3) ఇంగ్లాండ్ 4) ఫ్రాన్స్
9. 'మానవతావాదం అంటే సంస్కృతి' అని అన్నది?
   1) సిసిరో 2) డాంటే
   3) జ్యూలియస్ సీజర్ 4) పైవారంతా
10. ఇంగ్లాండ్‌లోని ప్రముఖ విద్యాకేంద్రం?
    1) ఈడన్ 2) హారో 3) 1, 2 4) రగ్బీ
11. మానవతావాదులు ఏ రకమైన దృక్పథాలను అలవరచుకున్నారు?
    1) విమర్శనాత్మక దృక్పథం
    2) సృజనాత్మక దృక్పథం
    3) 1, 2 4) సామాజిక దృక్పథం
12. ఇటలీలో సాంప్రదాయ రచనలు, రాతపత్రాలను సేకరించడం అభిరుచిగా ఎంచుకున్న మానవతావాది?
    1) ప్లాటో 2) పెట్రార్క్
    3) మాకియవెల్లి 4) పైవారందరూ
13. విమర్శనాత్మక దృక్పథాన్ని ఎంచుకున్న మానవతావాది?
    1) పెట్రార్క్ 2) లారెంజోవల్లా
    3) సీజర్ 4) సిసిరో
14. కింది వారిలో ప్రముఖ మానవతావాదులు?
    1) మాకియవెల్లి 2) పెట్రార్క్
    3) ప్లాటో 4) పైవారందరూ
15. 'ది ప్రిన్స్' అనే గ్రంథంలో రాజకీయ వ్యవస్థ మీద, ఇటలీ రాజకీయ పరిణామాలపై విరుచుకుపడిన వారు?
    1) రూసో 2) మాకియవెల్లి
    3) పెట్రార్క్ 4) సీజర్
16. కింది వాటిలో మాకియవెల్లికి సంబంధించిన సరైన వాక్యాలు గుర్తించండి.
    1) ఫ్లారెన్స్‌లో దౌత్యాధికారిగా పలు దేశాల సభలను సందర్శించారు.
    2) ప్రాచీన రోమన్ చరిత్రను అధ్యయనం చేశారు.
    3) రాజ్యం, చర్చి వేర్వేరు అని, రాజ్యం ఎప్పుడూ అద్భుత శక్తులపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు.
    4) పైవన్నీ
17. కాన్‌స్టాంటినోపుల్‌ను తుర్కియే (టర్కీ) ఆక్రమించిన సంవత్సరం?
    1) 1543 2) 1453 3) 1345 4) 1653
18. 1453 తరువాత బైజాంటైన్ నుంచి మేధావులు ఇటలీలోని ఏ ప్రాంతానికి వెళ్లి వారి గ్రంథాలను దాచారు?
    1) ఫ్లారెన్స్ 2) రోమ్ 3) మిలాన్ 4) పైవన్నీ
19. ప్రముఖ ఇటలీ పండితుడు గ్లోవన్నీ అరిష్పా 250 గ్రీకు రాతపత్రాలను, ఇతర గ్రంథాలను సేకరించారు. అవి ఎవరివి?
    1) తుసిడైడ్స్ 2) సోఫోక్లస్
    3) యురిపిడెస్ 4) పైఅందరివీ
20. గుటెన్‌బర్గ్ 150 బైబిల్స్‌ను ఎప్పుడు ముద్రించాడు?
    1) 1453 2) 1455 3) 1462 4) 1543
21. ప్రపంచ సాంస్కృతిక పునరుజ్జీవ ఉద్యమ ఆద్యుడు/పితామహుడు, డివైన్ కామెడీ గ్రంథకర్త?
    1) ప్లూటార్క్ 2) డాంటే
    3) తుసిడైడ్స్ 4) ప్లాటో
22. కింది వాటిలో పెట్రార్క్ గురించి సరైన వాక్యాలు?
    1) మానవతావాద పునరుజ్జీవన ఉద్యమానికి ఆద్యుడు.
    2) మానవుడి సుఖాలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు
    3) మానవతావాద పునరుజ్జీవన ఉద్యమానికి పితామహుడు.
    4) పైవన్నీ
23. బొకాషియో గురించి సరైన వాక్యాలు గుర్తించండి.
    1) దేశం ఇటలీ, నగరం ఫ్లారెన్స్
    2) మానసిక శాస్త్రానికి సంబంధించి ఇతడి మొదటి గ్రంథం - షీయమెట్టా.
    3) ఇతడి మరొక గ్రంథం.. హాస్యంతో కూడిన స్త్రీ, పురుష సంభాషణలు - డి.కెమరాన్
    4) పైవన్నీ
24. సెయింట్ పాల్ అనే పాఠశాలను ప్రారంభించిన ఇంగ్లాండ్ మానవతావాది?
    1) జాన్ కోలెట్ 2) బొకాషియో
    3) డాంటే 4) డి.కెమరాన్
25. కింది వాటిలో సరైన వాక్యాలు గుర్తించండి.
    1) ఇంగ్లాండ్ చక్రవర్తి 8వ హెన్రీ వద్ద ఛాన్సలర్‌గా పనిచేసిన థామస్ మోర్ గొప్ప కవి.
    2) థామస్ మోర్ గొప్ప మానవతావాది.
    3) థామస్ మోర్ యుటోపియాలో ఆదర్శ రాజ్యం, సమాజం గురించి వివరించారు.
    4) పైవన్నీ
26. ఫ్రాంకోయిస్ రెబిలియస్ సన్యాస జీవితాన్ని ప్రారంభించి గొప్ప మానవతావాదిగా ఎదిగారు. అతడిది ఏ దేశం?
    1) ఇంగ్లాండ్ 2) ఫ్రాన్స్ 3) రష్యా 4) అమెరికా
27. 'డాన్ క్విజోట్' అనే నవలను రాసినవారు?
    1) రెబిలియస్ 2) మిగుల్-డి-సెర్వాంటిస్
    3) థామస్ మోర్ 4) బొకాషియో
28. 'గట్టమెలాట', అశ్వికుడి విగ్రహం' లాంటి శిల్పాలను సహజ రీతిలో చెక్కిన శిల్పకారుడు?
    1) డావెన్సీ 2) రాఫెల్
    3) డొనాటెల్లో 4) ఆండ్రియస్ వెసాలజ్
29. ఆధునిక పద్ధతిలో కొత్త నిబంధన గ్రంథంలోని మేరి క్రీస్తు కథనం ఆధారంగా చిత్రాలు గీసిన వారు?
    1) జిటో బొండోనె 2) డొనాటెల్లో
    3) ఫిలిప్పో బ్రూ వెల్లెస్సీ 4) పై వారందరూ
30. సీస్టన్ ఛాపెల్ పైకప్పు మీద వేసిన 'పైటా' అనే శిల్పం రూపొందించినవారు?
    1) రాఫెల్ 2) లియోనార్డో డావెన్సీ
    3) డాంటే 4) థామస్ మోర్
31. ఫిలిప్పో బ్రూ వెల్లెస్సీ శిల్పకారుడు ఏ ప్రాంతానికి చెందినవారు?
    1) ఇంగ్లాండ్ 2) ఫ్లారెన్స్ 3) మెక్సికో 4) రోమ్
32. మోనాలిసా, ది లాస్ట్ సప్పర్ అనే చిత్రాలను గీసినవారు?
    1) లియోనార్డో డావెన్సీ 2) డొనాటెల్లో
    3) బొండోనె 4) రాఫెల్
33. మానవ శరీర భాగాలపై పరిశోధనలు చేసినవారు?
    1) లియోనార్డో డావెన్సీ
    2) ఆండ్రియస్ వేసాలియస్
    3) రాఫెల్ 4) పైవారందరూ
34. కింది వాటిలో లారెంజో ఘీబర్టి గురించి సరైంది?
    1) ఇతడు ఫ్లారెన్స్‌కు చెందినవాడు.
    2) కాథడ్రిల్ బాప్టిస్ట్ చర్చికు 30 ఏళ్లు కంచు ద్వారాలు తయారుచేశాడు.
    3) ఇతడు రూపొందించిన ద్వారాలపై సాల్మన్ చక్రవర్తి, ఇతర రాజుల ప్రతిమలున్నాయి.
    4) పైవన్నీ
35. ప్రస్తుతం ఫ్లారెన్స్ మ్యూజియంలో ఉన్న 'డేవిడ్' శిల్పం ఎత్తు ఎంత (అడుగుల్లో)?
    1) 15 2) 13 3) 14 4) 20
36. ఫ్లారెన్స్‌లోని కెథడ్రల్ గోథిక్ గోపురానికి రూపకల్పన చేసినవారు?
    1) డావెన్సీ 2) మైఖలాంజిలో
    3) ఫిలిప్పో బ్రూ వెల్లెస్సీ 4) రాఫెల్
37. కోసిమో - డి - మెడైస్ కోసం మెడిసి భవనం నిర్మించారు. ఈ గొప్ప నిర్మాణ కౌశలం ఉన్న ప్రముఖుడు?
    1) బర్తలోమియో 2) బ్రెమాంటే
    3) 1, 2 4) ఆండ్రియస్
38. బాలికల కోసం పాఠశాలను స్థాపించి, విద్యను అందించినవారు?
    1) కాసాండ్ర ఫెడలే 2) ఇసబెల్లా-డి-ఎస్టే
    3) విట్టోర్నో - డ - ఫెల్ట్రే 4) పైవారంతా
39. 'సాహిత్య అధ్యయనం వల్ల మహిళలకు ఎలాంటి గౌరవం లభించనప్పటికీ దాన్ని ప్రతి స్త్రీ తప్పనిసరిగా చదవాలి' అని అన్నవారు?
    1) కాసాండ్ర ఫెడలే 2) ఇసబెల్లా - డి- ఎస్టే
    3) విట్టోర్నో-డ-ఫెల్ట్రే 4) పైవారంతా
40. 'పాడువ' విశ్వవిద్యాలయంలో ఉపన్యాసాలు ఇచ్చిన కాసాండ్ర ఫెడలేకి వచ్చిన భాష?
    1) గ్రీకు 2) లాటిన్ 3) 1, 2 4) ఇంగ్లిష్
41. 'మాంతువా' దేశానికి చెందిన 'మాచేస్ ఆఫ్ మాంతువా'గా పేరొందినవారు?
    1) ఇసాబెల్లా-డి-ఎస్టే 2) కాసాండ్ర ఫెడలే
    3) విట్టోర్నో-డ-ఫెల్ట్రే 4) బర్తలోమియో
42. కిందివాటిలో సరైన జత?
    1) కోపర్నికస్ - పోలండ్
    2) జాన్ కెప్లర్ - జర్మనీ
    3) గెలీలియో - ఇటలీ 4) పైవన్నీ
43. మార్టిన్ లూథర్ బైబిల్‌ను జర్మనీ భాషలోకి అనువదించిన సంవత్సరం?
    1) 1512 2) 1522
    3) 1532 4) 1542



రచయిత: గద్దె నరసింహారావు

**సమాధానాలు**

1-4, 2-4, 3-1, 4-1, 5-3, 6-4, 7-2, 8-1, 9-3, 10-3, 11-3, 12-2, 13-2, 14-4, 15-2, 16-4, 17-2, 18-1, 19-4, 20-2, 21-2, 22-4, 23-4, 24-1, 25-4, 26-2, 27-2, 28-3, 29-1, 30-1, 31-2 , 32-1, 33-2, 34-4, 35-3, 36-3, 37-3, 38-3, 39-1, 40-3, 41-1, 42-4, 43-2.

(c) eenadu